ANDHRA BHOOMI Phones: Editorial — 74883 Office — 73244
SECUNDERABAD ANDHRA PRADESH

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-369

(11381)

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్లాసిఫైడ్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 130 ★ సికింద్రాబాద్ 12-2-1966 శనివారం ★ 4 పేజీలు : 8 పైసలు

ఆహార మండలాలపై పునఃపరిశీలనకు ఒప్పుకోక తప్పని స్థితి

అసధికార సవరణకు విషయ నిర్ణయ సభలో అధిక వోట్లు

దిగుమతులపై అతిగా ఆధారపడటం తగదని చర్చ సమయంలో పలువురి హెచ్చరిక

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

విషయ నిర్ణయ సభలో వచ్చిన తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా ప్రస్తుత ఆహార మండలాల నిర్వహణపై వెంటనే పునః పరిశీలన జరిపించడానికి ప్రభుత్వం అంగీకరించవలసివచ్చింది

ఆహార మండలాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శ్రీ విశ్వనాథ పాండే ప్రతిపాదించిన సవరణపై ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు ప్రతికూలంకు మధ్య ఘర్షణ చెలరేగింది.

సవరణను అంగీకరించాలని ప్రతిపక్షులు. పిల్లేదని శ్రీ సుబ్రహ్మణ్యం జాదించుకున్నారు చివరకు ప్రతిపక్షులు విభజనను కోరారు. సవరణ చాలావు వెగ్గే పరిస్థితుల విభజనకు కొంద[illegible] ఇరేకత తెలుపడంతో అయోమయ[illegible] గృహ్యడింది. విభజనకు కొంతమంది [illegible] నిరసన తెలియజేశారు.

శ్రీమతి ఇందిరా గాంధీ జోక్యంచేసుకొని ప్రభుత్వం ఈ విషయమై పరిశీలన జరుపుతుందని ప్రకటించారు. కాని ఆమె సమాధానం ప్రతిపక్షులకు సంతృప్తికలుగజేయలేదు.

ఆహార మండలాల పరిస్థితిపై పునఃపరిశీలన జరుపాలని సవరణ చేర్చడానికి తాను సిద్ధంగా ఉన్నానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ లేచి ప్రభుత్వ వోటిని అంగీకరించకుండా సవరణను నిగ్గానంలో చేర్చాలని పట్టుబడుతున్నవారు ఒకవైపు చేరండివేయాన్నారు. అధ్యక్షుని అభ్యర్థన వల్లకూడా ఫలితంలేకుండా పోయింది

చివరకు అధికార తీర్మానాన్నే కొద్ది మార్పులతో ఆమోదించడం జరిగింది

లేవు మహాసభలో ప్రవేశపెట్టబోతున్న తీర్మానం ప్రస్తుత ఆహారమండలాల నిర్వహణపై సత్వరపరిశీలన జరగాలని మాత్రమే చెప్పగలదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ప్రధాని అభిప్రాయం

ఆహారమండలాలను రద్దుచేయడానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మహిళా విభాగాల కన్వీనర్ల సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది

మిగులురాష్ట్రాలు మండలాల తొలగించుటకు అంగీకరించవన్నదే సమస్య అని అన్నారు.

ఏ.ఐ.సి.సి మహిళా విభాగం చైర్మన్ శ్రీమతి ముకుల్ బెనర్జీ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఢిల్లీలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఈవిషయమై స్పష్టమైన నిర్ణయం జరుగగలదని శ్రీమతి గాంధీ ఆశాభావం ప్రకటించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం తన ప్రసంగ సందర్భంలో ప్రధానికి విన్యాసం ఉత్పత్తి చేసే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయంతో కేరళలో పరిస్థితిని మెరుగుపరచడానికి యత్నించగలనని హామీ ఇచ్చారు.

ఆహార విధానంపై వచ్చిన సడలింపు విమర్శలకు మాటుగా సమాధానం చెబుతూ మిల్లర్ల ద్వారా కాకుండా నేరుగా ప్రభుత్వ ధాన్యసేకరణ జరుపడంగూర్చి రాష్ట్రాలవారిగాగల ఆహార మండలాలను రద్దుచేయడంగూర్చి జరుగడానికి వీలేదని ఖండితంగా చెప్పారు.

అందరికంటే తీవ్రంగా విమర్శించింది శ్రీ కె. డి. మాలవీయ ఆయన ప్రసంగిస్తూ ఆహార మంత్రిని డాక్టరుతో పోల్చారు.

రోగిని డాక్టరుకు అప్పగించాము కాని ఆ డాక్టరు అసలు రోగమే మీకు తెలుసుకోలేక పోతున్నాడు. రోగం ముదురుతూ పోతున్నది" అని శ్రీ మాలవీయ అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీ మాలవీయ విమర్శకు జవాబు చెబుతూ డాక్టరు రోగ నిదానం చెయలేక పోతున్నాడన్న ప్రశ్న [illegible] లేదు [illegible] అనవసరంగా [illegible] అని అన్నారు. డాక్టరుమీద విశ్వాసం లేకపోతే తీసివేయండి. అంతేకాని ఒకసారి అల్లోపతి, ఆయుర్వేదం యునానీ అన్ని మందులు ఇచ్చి చికిత్స చేయమని గందరగోళంమాత్రం చేయవద్దు అని ఆయన అన్నారు.

సభ్యుల విమర్శలు

ఆహార పరిస్థితిపై విషయ నిర్ణయ సభలో నేడు రెండవరోజు కొనసాగిన చర్చలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానాలు పేలవంగాను, ఆలోచనారహితంగాను లోపభూయిష్ఠంగాను ఉన్నాయని వివిధ ప్రాంతాలకు చెందిన డెలిగేట్లు నిశితంగా విమర్శించారు.

ఎరువుల ధరలను హ్యాక్ రీతిలో నిర్ణయించుకొనే స్వేచ్ఛకల్పిస్తూ ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని శ్రీ కె. డి. మాలవీయ విమర్శించారు. సోషలిస్టు లక్ష్యాలకు అంతిమమైన ఏకేశం కూడా ఇట్టి నిర్ణయం గైకొనబోదని ఆయన అన్నారు

ప్రభుత్వం, భూసంస్కరణలను అమలు పరచి, రైతులకు ఆర్థికంగా రుణ సౌకర్యాలను కల్పించి ఉండవలసినదని శ్రీ మాలవీయ అన్నారు.

ఆహార కొరతను భర్తీచేసుకొనడానికి విదేశాలనుండి భాన్యం దిగుమతులపై విపరీతంగా ఆధారపడే మనస్తత్వం ప్రభుత్వంలో ప్రారంభమైనదని చాలావు యాపన్నాంది వక్తలు విమర్శించారు

మహారాష్ట్రకు చెందిన శ్రీ మతి శారదా ముఖర్జీ చేటి చర్చలో ప్రసంగించి మాట్లాడుతూ, పి. యల్ -480 పథకంపై ఆధారపడి ఉండవలసిన పరిస్థితి ఇప్పటికీ కొనసాగుతున్నదనీ విమర్శించారు ఆహార సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దేశీయ పద్ధతులను అవలంబించినట్లయితే ఈ సమస్య పరిష్కారం కావేదని అన్నారు.

ప్రభుత్వం మొదటి మూడు ప్రణాళికలలోను పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి వ్యవసాయ రంగాన్ని ఉపేక్షించినదని, ప్రాధాన్య క్రమ నిర్ణయంలో ఈ విధమైన లోపాలను సరిదిద్ది పథకాల నిర్వహణ నిర్దుష్టంగాసాగిపోయే విధంగా శ్రద్ధ వహించాలని ఆమె చెప్పారు.

దేశంలో అపారంగా ఉన్న అంగబలాన్ని వ్యవసాయరంగంలో అధికోత్పత్తి సాధించడానికి సమీకరించాలని సూచిస్తూ సుశిక్షితులైన వ్యవసాయదారుల దళాన్ని (కిసాన్ ఫౌజ్) ఏర్పాటు చేయాలని ఆమె చెప్పారు

ఆహార మండలాల విధానిని రద్దు జరగాలని వీరారుకు చెందిన శ్రీ ఎస్. ఎన్ మిశ్రా కోరారు. సమస్యను పూర్వకమైన పద్ధతిలోను నిష్పాక్షపాతమైన పద్ధతిలోను ఆహార సమస్యను పరిశీలించే నిమిత్తం జాతీయ మండలి నొకదానిని నెలకొల్పాలని శ్రీ మిశ్రా సూచించారు.

కేంద్ర ఆహార శాఖ మంత్రి ఎరువుల గురించి వివరితమైన ప్రాధాన్యం చూపుతున్నారని, ఇది కేవలం ఎరువులవల్లనే ఆహార సమస్య పరిష్కారం కాగలదన్నట్టు ఉన్నదని శ్రీ మిశ్రా విమర్శించారు

ఆహార, ఆర్థిక సమస్యలపట్ల వర్కింగ్ కమిటీ తగినంత శ్రద్ధ చూపడంలేదనీ, ఇది తమకు విచారం కలిగిస్తున్నదని ఆయన అన్నారు. ఆర్థిక విభాగాలను రూపొందించే బాధ్యతను కాంగ్రెస్ అధ్యక్షుడు నియమించే సంఘానికి, వదలి

(మిగతా 4వ పేజీలో)

మార్చి 20 ప్రాంతంలో ఇందిరాగాంధీ అమెరికా ప్రయాణం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 యుఎన్ ఐ

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్చి 20 ప్రాంతంలో అమెరికా వెడుతారు

మాతృభాషలోనే మాట్లాడాలని కేరళ సభ్యురాలికి సలహా

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 (యు ఎన్ ఐ.)

కేరళ డెలిగేటు శ్రీమతి ఎం. కమలం నేడు విషయ నిర్ణయ సభలో ఆహార సమస్యపై తీర్మానంలో ఇంగ్లీషులో మాట్లాడబోగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఆమెను తన మాతృభాష అయిన మళయాళంలోనే మాట్లాడమని కోరారు.

దేశపౌరులపై విదేశ రుణభారం

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 (యు ఎన్ ఐ)

దేశంలోని ప్రతిస్త్రీ పురుషుడు విదేశాలకు తలా 85 రూపాయల మేరకు రుణపడి ఉన్నారని శ్రీ మహావీర్ త్యాగి నేడు కాంగ్రెస్ విషయనిర్ణయ సభలో ప్రసంగిస్తూ అన్నారు. ఇండియా విదేశాలనుండి తెచ్చుకున్న రుణాలు 8500 కోట్ల రూపాయల మేర ఉన్నాయని, ఈ రుణాలను దేశంలోని ప్రజలందరికీ పంచితే మనిషికి 85 రూపాయల రుణభారంపడ్తుందని ఆయన చెప్పారు

"ఖర్చుచేయండి, మీకు దొరికినంతకాలం తోచినంత ఖర్చు చేయండి. కాని ఇప్పుడు అన్నానికి పడుతున్నట్టుగా రేపు దీని గురించి ఏడవకతప్పదని గుర్తుంచుకొండి" అని త్యాగి అన్నారు.

ఆర్థిక పరిస్థితిపై పరిశీలనకు కమిటీ

కామరాజ్‌కు అధికారమిస్తున్న వర్కింగ్ కమిటీ తీర్మానానికి విషయ నిర్ణయ సభ ఆమోదం

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ.)

ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులను, ఇటీవలి సంవత్సరాలలో తగినంత అభివృద్ధి సాధ్యం కాకపోవడానికి కారణాలను పరిశీలించే నిమిత్తం కమిటీ నియమించడానికి కాంగ్రెస్ అధ్యక్షునికి అధికారమిస్తూ కాంగ్రెస్ విషయ నిర్ణయసభ వర్కింగ్ కమిటి తీర్మానాన్ని నేడు ఆమోదించినది

కామరాజ్ నియమించే కమిటి మార్చి 31వ తేదీలోగా తన నివేదికను వర్కింగ్ కమిటికి సమర్పిస్తుంది.

ఈ తీర్మాన ప్రతిపాదకులైన సంజా కమిటీచేసే సిఫార్సులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధగా పరిశీలించగలవని హామీ ఇచ్చారు.

తృతీయ ప్రణాళికా కాలంలో జాతీయాదాయం పెరుగుదల చాలా తరుగుపోయిందని సంజా అన్నారు. 80శాతం పెరుగుదల పారిశ్రామికాలనిలక్ష్యంలాగా 16 శాతం పెరుగుదల మాత్రమే సాధించబడినదని సంజా అన్నారు.

అభివృద్ధి ప్రణాళికలను పునఃపరిశీలన చేయడం అవసరమై పోయిందని ఆయన అన్నారు. మనప్లానింగ్ విధానంలో పనున్న లోపాలేకదాన్ని అమలుపరచే పద్ధతిలో లోపమున్నదా పరిశీలించాలని ఆయన అన్నారు.

ఆచరణ శూన్యం

తీర్మానాన్ని సమర్థిస్తూ మాట్లాడిన శ్రీ బిజుపట్నాయక్ కాంగ్రెస్ సభలో ఆమోదించిన తీర్మానాలను అమలు పరచకపోవడమే ముఖ్య అవరోధం అని అన్నారు.

శ్రీ భగవత్ ఝాఆజాద్ బాబూ భాయిచెబాయ్ ప్రభుత్వ విధానాలను విమర్శించారు.

విమానం జాడ తెలిపినవారికి నగదు బహుమతి

కాశ్మీర్ ప్రభుత్వ ప్రకటన

జమ్మూ ఫిబ్రవరి 11 (పి టి ఐ)

ఇటీవల గల్లంతైన విమానం జాడ తెలిపినవారికి కాశ్మీర్ ప్రభుత్వం నగదు బహుమతి ప్రకటించినది.

బనిహాల్ మంచుకొండల ప్రాంతంలో విమానం పడిపోయి ఉండుందని అనుమానిస్తున్నారు

నిరంతరం తుఫానుగాడ్పులు వీస్తున్నకారణంగా అన్వేషణకై వెళ్ళిన భారత వైమానికదళ విమానాలు వెనక్కు మళ్ళి రావలసి వచ్చింది.

37 మంది ప్రయాణం చేస్తున్న ఫాకర్ ఫ్రెండ్‌షిప్ విమానం గత సోమవారంనాడు గల్లంతైన విషయం పాఠకులకు తెలిసినదే.

కొండలమీద అనేక అడుగుల మంచు పేరుకొని పోవడంవల్ల అన్వేషకులు సాగిస్తున్న ప్రయత్నాలు ఇంకా కష్టతరమై పోయాయి.

ఇందిరాగాంధీతో నాగానాయకుల చర్చలు

నెహ్రూనగర్, ఫిబ్రవరి11 యు ఎన్ ఐ

అజ్ఞాత నాగానాయకులు ప్రధాని ఇందిరాగాంధీని ఫిబ్రవరి 18, 19 తేదీలలో కలుసుకొంటారు.

త్వరలో మంత్రివర్గ పరిశీలన

నెహ్రూనగర్ ఫిబ్రవరి 11 (యుఎన్ ఐ)

కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో నేడు ఆమోదించబడిన అసధికార తీర్మానం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఆహారమండలాలరద్దు సమస్యపై త్వరలో పరిశీలన జరపగలదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు తెలిపారు.

ఆహారమండలాలను రద్దుచేయాలన్న తీర్మానానికి విషయ నిర్ణయసభలో వచ్చిన వోట్లసంఖ్య గణనీయంగాఉన్నప్పటికీ మెజారిటీఉందనిమాత్రంతానుకోవడం లేదని ఆయన అన్నారు.

ప్రశ్న: సభ ఆమోదించిన సవరణను మీరు పరిశీలించి, అమలు జరుపుతారా?

సమాధానం: ఈ ప్రశ్నలను మేము మధ్యమధ్య పునః పరిశీలిస్తూనే ఉంటాము.

ప్రశ్న: అవిషయాన్ని అత్యున్నత స్థాయిలో పరిశీలిస్తారా?

సమాధానం: అవును మంత్రివర్గం పరిశీలిస్తుంది.

ప్రశ్న: మీకు రాజీనామా చేయాలనిపించేటంతగా బాధకలిగించా?

సమాధానం: లేదు నాకేం బాధలేదు.

శ్రీ విశ్వనాథ్‌పాండే చెప్పిన ఈ సవరణ నేడు విషయ నిర్ణయ సభ మండపం జయిట, వక్తృత్వ గదులలో తీవ్ర చారోపవాదాలను రేకెత్తించినది.

ఆహార మండలాలను తీవ్రంగా విమర్శించిన శ్రీ కె.డి. మాలవీయ ఇలా అన్నారు ఎంతో కాలం తర్వాత ఎ ఎ సి. సభ్యులు తమ అభిప్రాయాలను గట్టిగా చెప్పారు. పార్టీలో తిరిగి జీవం వచ్చినది. ప్రజాస్వామ్యంలో ఇలా జరగాలి.

ప్రభుత్వ ఆహార విధానంపైవిమర్శలు చేసిన వారిలో ఒకరైన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ విభూతి మిశ్రా ఆహార మండలాలను రద్దుచేస్తే రైతుకు లాభం కలుగుతుందన్నారు.

శ్రీమతి కారకేశ్వరిసిన్హా వాయకులు అధిక సంఖ్యాక సంఖ్యలు అభిప్రాయాన్ని అంగీకరించడం హర్షించదగిన విషయమన్నారు.

దేశాయ్ పరిపాలనా సంస్కరణల సంఘం బుటదాఖలైనట్టే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11 యుఎన్ ఐ

పరిపాలనా సంస్కరణలసంఘం అధ్యక్షులు శ్రీ మొరార్జీ దేశాయ్‌కి మంత్రిమండలిలో ప్రధాని తరువాతస్థానం ఇవ్వడం సాధ్యంకాదని కేంద్రం ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది

ఇంతవరకు ఇటువంటి సంఘాల అధ్యక్షులకిదివరకే అవిధమైన స్థానం కల్పించలేదని అది సాధ్యంకాదని ప్రభుత్వం భావించినది

ఈనిర్ణయాన్ని శ్రీ దేశాయ్ కి త్వరలో తెలియజేయ నున్నట్టుకూడా తెలుస్తున్నది.

ప్రధాని తరువాత స్థానం ఇవ్వని పక్షంలో శ్రీ దేశాయ్ యీ సంఘం అధ్యక్షులుగా పని చేయరని కూడా అభిజ్ఞ వర్గాల ద్వారా తెలియవచ్చినది.

పరిపాలనా సంస్కరణల సంఘంలోని ఇతర సభ్యులు నలుగురు -పార్లమెంట్ సభ్యులు-కూడా తమకు మంత్రులతో హోదా ఇవ్వని పక్షంలో సంఘం సభ్యులుగా పనిచేయలేమని తెలియచెప్పినట్టు తెలుస్తున్నది

విదేశాంగ విధానంపై ఏకాభిప్రాయం ఉండదని వెల్లడి

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 యుఎన్ ఐ

హార్టికి చెందిన ప్రముఖ నాయకుల మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా ఈసారి కాంగ్రెస్ మహాసభలో విదేశాంగ వ్యవహారాలపై లాంఛనంగా తీర్మానమేదీ చర్చకు రాకపోవచ్చు

నిజానికి సర్దార్ స్వరణ్ సింగ్ వద్ద ఒక ముసాయిదా సిద్ధంగా ఉన్నదని కాని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేటి ప్రసంగంలో ముఖ్యాంశాలన్నిటిని గురించి ప్రస్తావించినందున విడిగా తీర్మానమేదీ అవసరం లేదని భావించారు

డబ్బుకోసం విమానం పడగొట్టాడట

టోక్యో ఫిబ్రవరి 11 (యుఎన్ ఐ)

ఇటీవల సముద్రంలో కూలిపోయిన జపాన్ ఆల్ నిప్పన్ ఎయిర్ లైన్స్ విమానాన్ని బాంబుపెట్టి పేల్చివేశానని చెప్పుతూ 550 వేల డాలర్లు ఇవ్వకపోతే మరోవిమానాన్ని పేల్చివేస్తానని బెదిరిస్తూ ఆ విమానయాన సంస్థకు ఒక అజ్ఞాత లేఖ అందినది అంతమొత్తాన్ని సూట్ కేసులోపెట్టి ఒక హోటల్ గదిలో ఉంచారు పోలీసులు అనూటకేసును జాపలా కాస్తున్నారు.

హాలెండ్‌నుండి ఆహార ధాన్యాలతో ఇండియాకు నౌక పయనం

హేగ్, ఫిబ్రవరి 11 (రాయిటర్)

190 టన్నుల ఆహార ధాన్యాలతో రాటర్ డామ్ నుండి నేడు ఇండియాకు ఒక నౌక బైల్దేరినది హాలెండ్ నుండి ఆహారాన్ని తీసుకువెడుతున్న నౌకలలో ఇది రెండవది.

గోవిందన్ నాయర్ నిరాహారదీక్ష విరమణ

క్విలన్, ఫిబ్రవరి 11 (పి టి ఐ)

కమ్యూనిస్టు నాయకుడు పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం ఎన్. గోవిందన్ నాయర్ తొమ్మిది రోజుల నుండి సాగిస్తున్న నిరాహారదీక్షను నేటి మధ్యాహ్నం విరమించారు క్విలన్ మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులు ఇచ్చిన హామీపత్రం ప్రకారం

కేరళలో వందమంది కమ్యూనిస్టుల నిరాహారదీక్ష

ట్రివేండ్రం, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

కేరళ యువజన సమాఖ్యకు చెందిన సుమారు వంద మంది నేడు ట్రివేండ్రం సచివాలయం ముందు ఇతర ప్రభుత్వ కార్యాలయాల ముందు నిరాహారదీక్ష వహించారు. విద్యార్థులపై పోలీసులు గూర్చి దర్యాప్తు జరపాలని బియ్యం రేషన్ హెచ్చింపాలనికోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నేడు నిరాహారదీక్ష వహించారు

"సమరసమితి" వాలంటీర్లు వివిధ ప్రభుత్వ కార్యాలయాలవద్ద ప్రదర్శనలు జరిపినందున్నా పోలీసులు నేడు 200 మంది వాలంటీర్లను అరెస్టుచేశారు.

మద్రాస్‌లో జర్నలిస్టుల వేజ్ బోర్డు సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 11 (పిటిఐ)

వర్కింగ్ జర్నలిస్టుల నాన్ జర్నలిస్టుల వేతనాల సంఘాలు రేపటినుండి ఇక్కడ జరుగబోయే సంయుక్తంగా సమావేశం జరుపుతాయి.

ఈ వేతనాల సంఘాలకు అధ్యక్షులైన శ్రీ జి. కె. సింధే నేడిక్కడకు వచ్చారు

మద్రాసు సమావేశాల అనంతరం యీ వేతనాల సంఘాలు ఎర్నాకుళం వెడతాయి.

చావు బ్రతుకుల సమస్య

నెహ్రూనగర్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ.)

శ్రీ సుబ్రహ్మణ్యం అనుసరిస్తున్న ఆహార విధానాన్ని కాదు విమర్శించలేదనేదేనేటి ఉదయం కాంగ్రెస్ విషయ నిర్ణయసభలో ప్రసంగించిన శ్రీ పి.ఎమ్. స్టెఫెన్(కేరళ) అన్నారు.

ఆయన ఇలా అన్నారు.

"శ్రీ సుబ్రహ్మణ్యం సమస్య పరిపాలనా సంబంధమైనది వాసమస్య ప్రకటనడమా లేదా అన్నది. దీనికి ఖచ్చితంగా ఆటో ఇటో చెప్పి సమాధానంచెప్పమని అడుగుతున్నాను.

"తరుగు రాష్ట్రమైన కేరళను వేరుచేసినప్పుడు ప్రజలకు తిండిపెట్టే బాధ్యతను కూడా తీసుకొని తీరాలి వేరుచేసి తిండిలేకుండా మాడ్చేవాళ్ళు ఎవరికీ లేదు"

మగాకాదు-ఆడాకాదు

కైరూర్, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

ప్రధాని అయిన వ్యక్తి "మగాకాదు ఆడాకాదు" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చేదిక్కడ అన్నారు

ప్రధాని ఏ ఒక్క మతానికి, ప్రాంతానికి, భాషకు చెందిన వ్యక్తి కాకూడదని అందరికీ ప్రతినిధిగా ఉండాలని మహిళల సభలో ప్రసంగిస్తూ ఆమె చెప్పారు.

రాష్ట్రపతి తిరిగి ఢిల్లీకి చేరిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (యుఎన్ ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మూడు రోజుల బొంబాయి పర్యటన కార్యక్రమం అనంతరం నేడు మధ్యాహ్నం ప్రత్యేక రైలులో ఢిల్లీకి తిరిగి వచ్చారు.

పెకింగ్‌కు సమితి సభ్యత్వానికై రష్యా, ఆఫ్ఘనిస్తాన్ విజ్ఞప్తి

మాస్కో ఫిబ్రవరి 11 (రాయిటర్)

చైనాకు సమితి సభ్యత్వం ఇవ్వాలని సోవియట్ యూనియన్, అఫ్ఘన్ దేశాలు నేడు విజ్ఞప్తిచేసాయి

అఫ్ఘన్ ప్రధాని మహమ్మద్ హాషిమ్ సోవియట్ పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు మన దేశానికి మధ్య తంతి తపాలా సౌకర్యాలు పునఃప్రారంభం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11 (పి. టి ఐ)

భారత-పాకిస్తాన్ దేశాల మధ్యయుద్ధ సమయంలో నిలిపి వేసిన పోస్టల్ సౌకర్యాలను వెంటనే పునరుద్ధరిస్తున్నట్టు నేడు ఇక్కడి అధికారికంగా ప్రకటించారు

ఉభయ దేశాల మధ్య తపాలా సౌకర్యాల పునరుద్ధరణ గురించి ఇండియా చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తున్నట్టు పాకిస్తాన్ పోస్ట్ ఆఫీస్ డైరెక్టర్ జనరల్ భారత తంతి-తపాలా బోర్డు కార్యదర్శి యానికి టెలిగ్రామ్ పంపారు.

లాహోర్ కు చెందిన్న రాకపోకలు పునః ప్రారంభ మయ్యేంతవరకు పశ్చిమ పాకిస్తాన్ భారత దేశాల మధ్య ఉత్తరాల సంచులను డోగ్రావద్ద మార్పు కొనడం జరుగుతుంది

తూర్పు పాకిస్తాన్, భారత దేశాల మధ్యట టపాను కరీంగంజ్, తెడె అనే చోట మార్పుకొంటారు.

తూర్పు పాకిస్తాన్‌కు పశ్చిమ పాకిస్తాన్‌కు కూడా ఇక ముందు, వెనుకటి వలెనే ఉత్తరాలు, జంగిలను పంపించవచ్చు. పోస్టేజి నోట్లు, తపాలా పార్సలు కూడా వెనుకటి వలెనే ఉంటాయి.

ఉభయ దేశాల మధ్య టపా సౌకర్యాలను గత సెప్టెంబర్ లో ఆపివేసారు

తూర్పు పాకిస్తాన్‌కు, భారత దేశానికి మధ్య నేటి ఉదయంనుండి ట్రంక్ కాల్ సర్వీసులు కూడా పునః ప్రారంభమైనవి కుష్టియాకు ఢాకాకు కలకత్తా నుండి రెండుటెలిఫోన్ లైన్లను ఏర్పాటు చేసారు

పంజాబ్ పరిస్థితిపై కామరాజ్, ఇందిరతో దర్బారాసింగ్ చర్చలు

నెహ్రూనగర్ ఫిబ్రవరి 11 (పి.టి ఐ)

పంజాబ్ హోంమంత్రి శ్రీ దర్బారా సింగ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తోను, ప్రధాని శ్రీమతి ఇందిరతోను రాష్ట్ర రాజకీయ స్థితిగతులపై సమాలోచనలు జరిపారు.

తాష్కెంట్ ప్రకటనపై కాంగ్రెస్ ఎం.పి.లకు క్లుప్త నివేదిక

న్యూఢిల్లీ ఫిబ్రవరి 10 (యు ఎన్. ఐ)

తాష్కెంట్ ప్రకటనపై సర్దార్ స్వరణ్ సింగ్ త్వరలో కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సభ్యులందరికీ క్లుప్తమైన నివేదికను పంపుతారట.

పార్లమెంట్ లో తాష్కెంట్ ఒప్పందంపై జరిగే విమర్శలకు సమర్థవంతంగా సమాధానాలివ్వడానికి సభ్యులకుఅవసరమైనమేరకు సమాచారాన్ని అందజేయడం ఈ చర్యలక్ష్యం.

ఆంధ్రభూమి పాఠకులకు విజ్ఞప్తి

అన్ని వస్తువులతోపాటు పత్రికా ప్రచురణకు అవసరమైన ముడి పదార్థాల ధరలు కూడా హెచ్చినవి ముఖ్యంగా విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్న న్యూస్ ప్రింట్ ధర ఆకాశాన్నంటుతున్నది. ఫలితంగా పత్రికల ఉత్పత్తి వ్యయం విపరీతంగా అనుదినం పెరిగిపోతున్నది ఈ పరిస్థితిలో అధిక వ్యయ భారాన్ని తట్టుకోవడానికిగాను "ఆంధ్రభూమి" విడి ప్రతి వెలను ఒక్క పైస పెంచడమైనది

ఈ నెల 1వ తేదీ నుండి "ఆంధ్రభూమి" విడి ప్రతి ఖరీదు 8 పైసలు ఆదివారం 10 పైసలు ఐతే గత నెలాఖరులోగా ఈ కార్యాలయంలో సొమ్ము చెల్లించి చందాదారులుగా నమోదు చేసుకొన్న వారికి మాత్రం ఈ ధర మార్పు వర్తించదు

తప్పని సరియైన యీ స్వల్ప హెచ్చింపును పాఠకులు సహృదయతతో అర్థంచేసుకుని సహకరిస్తారని విశ్వసిస్తున్నాము

చందా రేట్లు

	ఏజంటు ద్వారా రూ.	పోస్టు ద్వారా రూ.	విమానం ద్వారా రూ.
ఒక నెలకు	2-75	—	—
మూడు నెలలకు	8-25	9-25	11-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
సంవత్సరానికి	33-00	33-00	40-00

జనరల్ మేనేజర్
ఆంధ్రభూమి

పంచాంగం

శనివారం ఫిబ్రవరి - 12

స్వస్తిశ్రీ శాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర మాఘ కృష్ణ సప్తమి ఉదయం గం. 7-42 నిముల వరకు తదుపరి అష్టమి విశాఖ రాత్రి గం. 12-22 నిముల వరకు తర్వాత అనూరాధ వర్జ్యం ఉదయం గం. 6-50 నిముల నుండి గం. 8-26 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము ఉదయము ప్రయాణములకు. వ్యాపార సంబంధ విషయములకు మాత్రమే శుభము ఉద్యోగ ప్రయత్నములో స్పష్టత్వలేదన. క్రీడారంగ సంబంధ విషయములు మానుకొనుటయే మంచిది.

సాయంకాలము ఏ కొత్త ప్రయత్నములూ శుభములు కావు, బహిరంగ సభలు. ఉద్యోగ ప్రయత్నములు, గృహములు భూములు కొనుగోలు చేయుట వ్యాపారపు ఒప్పందములు శుభఫలితముల నీయజాలవు.

వ్యాపారరంగం: నూనెలు, మానె గింజలు, ప్రత్తి జనపనార, యధాతథముగా నుండును పెండి, బంగారములు, స్టాకులు, షేర్లు ధర తగ్గును.

ఆంధ్ర భూమి

శనివారం, 12 ఫిబ్రవరి 66

యాంత్రికంగా నడిచే వ్రతవిధానం

అందరికీ చిరపరిచితమైన వ్రత విధానపు తతంగంవలె జైపూర్ మహాసభ కార్యక్రమం నడుస్తూండడంవల్ల ఆలోచనాశక్తికి ప్రత్యేక మైన పని కల్పించవలసిన బుబ్బంది ఎవరికీ కలగడం లేదు. నలిగిన బాటలోనే అందరూ నడుస్తున్నారు తిరుపతి వెంకట కవుల "ఉద్యోగవిజయాలు"నాటక ప్రదర్శనంలోవలె అవే పాత్రలు, అవే పద్యాలు; అవే పునరుక్తి వాక్యాలు ఏ పాత్ర ఏ "పోర్షను" వల్లిస్తుందో మనకుముందేతెలుసు ఏ పాత్ర నుండి ఏమి ఆశించాలో అదీ తెలుసు. కొత్తందనం లేక పోవడంలో కూడా ఒక సిదుపాయం ఉంది. మార్పులు చేర్పులు లేకండా ఎవరి పోర్షను వారు అప్పగిస్తారు గనక పాఠంలోలేని వాక్యాలు, అభిప్రాయాలు వినిపిస్తాయేమోననే ఆసక్తికి కూడా తావు లేకండా పోయింది.

తాష్కెంట్ తీర్మానం ఆమోదించబడింది;అనుకున్న పద్ధతిలోనే చర్చ జరిగింది ప్రధాని శ్రీమతి ఇందిర ప్రసంగం నేలబారుగా నడిచిందిగాని మిరుమిట్లుగొలిపే ఉత్తేజ వాక్యాలు, భావాలు, ఏవీ లేవు. ఆమెకొక స్వంత శైలి యింకా ఏర్పడలేదు కాశ్మీర్ విషయంలో భారత ప్రభుత్వ వైఖరి మారలేదని మాత్రం స్పష్టం చేశారు. అంతవరకూ నయమే; అది ఖాయమై అయితే. కేంద్రం పాలసీకి విరుద్ధంగా యిటీవల ప్రసంగించిన శ్రీ జగజీవన రామ్‌ను సంజాయిషీ అడిగి, యికమీదటనైనా ఆయనను అదుపులో పెట్టవలసిన బాధ్యత ప్రధానిది

ఆహార సమస్యపై తీర్మానం కూడా. కాంగ్రెస్ సంప్రదాయం ప్రకారం అయోమయంగా నడిచింది. శ్రీయుతులు ఎస్ ఎన్ మిశ్రా కే డి మాలవ్యా ప్రభృతులు ఘాటుగా ఉపన్యసించారు. మాలవ్యాగారు సోషలిస్టసిద్ధాంతానికి తెలుసు. ఆయన ప్రసంగం ఏ పద్ధతిలో ఉంటుందో మనం ముందు ఊహించుకున్నట్లుగానే ఉండిగాని, కొత్త ఆలోచనలు అనవసరంగా ప్రవేశపెట్టి మనకు ఆశాభంగం కలగించలేదు. రసాయనిక ఎరువుల ఉత్పత్తి పెంచడం కోసం అమెరికన్ వ్యాపారస్థులు యిక్కడ ఫ్యాక్టరీలు నిర్మించడానికి అనుమతినిస్తూ కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కొన్ని ఏర్పాట్లు చేశారు.

అమెరికన్ పెట్టుబడిదారులు యిక్కడికి వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడం కన్న దారుణమైన అఘాయిత్యం మరొకటి ఉండబోదని శ్రీ మాలవ్యా అంటారనీ, గట్టిగా ప్రతిఘటిస్తారనీ శ్రీ సుబ్రహ్మణ్యానికి తెలుసు; దేశానికి తెలుసు. అనుకున్నట్లుగానే మాలవ్యా అతి తీవ్రంగా ఖండించారు; మన సోషలిజమ్ మైలపడితే ఆయన భరించగలరా?

నీరు దొరక్క దాహంతో పీక ఆర్చుకుపోయే అగ్రవర్ణ ఛాందసుడు ప్రాణాలు పోయినా సరే నంటాడుగాని తమ్ము జాతి వ్యక్తి అందించే నీరు స్వీకరిస్తాడా? సోషలిస్టు ఛాందసత్వం కూడా అలాంటిదే దేశంలో ఎరువుల ఉత్పత్తి మన అవసరాలకు చాలకపోయినా సరే పెంచే శక్తి ప్రస్తుతానికి మనకు లేకపోయినా సరే. ఆహారోత్పత్తి దెబ్బ తింటున్నా సరే, ఎరువుల బ్లాక్ మార్కెటు దారుణస్థాయికివచ్చి రైతులు యాతన అనుభవిస్తున్నా సరే. ఫ్యాక్టరీల సత్వరనిర్మాణానికి అమెరికన్ వ్యాపారస్థులు మట్టుకు అడుగుపెటకూడదు స్పటికం వంటి మనసోషలిసు ఆదర్శం మలినమవుతుంది!

అమెరికన్ ధనసహాయం, గోధుమల సహాయం—అవి మన సోషలిజాన్ని కలుషితం చేయడంలేదా? వీరసోషలిస్టుల వాదనలు విచిత్రంగా ఉంటాయి

పోనీ. ఎరువుల ఉత్పత్తికి మార్గాంతరమేమిటి? ఆహార ధాన్యాల అధికోత్పత్తిని ఎలా సాధించాలి? వివరమైన పథకాన్ని మాలవ్యా గారు చెప్పలేరు సోషలిస్టు సూత్రాలను కాపాడడ మెలాగనే మధనలో పడి అంత కన్న ముందు ప్రజల్ని ఆకలిబాధ నుండి కాపాడడ మెలాగనే "అల్ప సమస్య"ను ఆయన విస్మరిస్తున్నారు. సిద్ధాంత వీరులతో వచ్చిన చిక్కే అది.

శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీమతి శారదాముఖర్జీగారల విమర్శలు కూడా ఆకాశ మార్గాన్నే అనుసరించాయి రసాయనిక ఎరువుల సమృద్ధి ఒక్కటే సమస్యను పరిష్కరించబోదని మిశ్రా ఉవాచ. అలాగని ఎవరన్నారు? ముఖ్యమైన అవసరాలలో ఎరువులొకటి వాటి ఉత్పత్తి అధికం చెయడంకోసం సుబ్రహ్మణ్యంగారు ప్రయత్నించడంలో అనుచితమేమున్నది? కుతర్కానికి, సహేతుక విమర్శకూ తేడా ఉందనేది మిశ్రాగారు మరిచిపోయారు

శ్రీమతి శారదా ముఖర్జీ ప్రసంగం ఇంకా రక్తి దాయకంగా ఉంది. దేశరక్షణకు సైన్యాలను ఏర్పాటు చేసినట్లు వ్యవసాయోత్పత్తికి "కిసాన్ సైన్యం" అనే శాఖను ఏర్పాటుచేసి తర్ఫీదు నిచ్చి రంగంలోకి దించాలని ఆమె సూచించారు పైమానికదళం పూర్వపు అధిపతి స్వర్గీయ ఎయిర్ మార్షల్ ముఖర్జీ భార్య శ్రీమతి శారద మాధిగా తెలియదు గాని శ్రీమతి విజయలక్ష్మిపండిత్‌కు అత్తవారితరపుబంధువంటూరు. జపాన్‌లో ముఖర్జీ విషాద మరణానంతరం శ్రీమతి శారదా ముఖర్జీని 1962లో మహారాష్ట్రలో ఒక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ టికెట్టుపైన లోక్ సభకు పోటీ చేయించారు. ఆమె గెలిచారు

అమెరికన్ యిక్కడికి వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడం కన్న దారుణమైన అఘాయిత్యం మరొకటి ఉండబోదని శ్రీ మాలవ్యా అంటారనీ, గట్టిగా ప్రతిఘటిస్తారనీ శ్రీ సుబ్రహ్మణ్యానికి తెలుసు; దేశానికి తెలుసు. అనుకున్నట్లుగానే మాలవ్యా అతి తీవ్రంగా ఖండించారు; మన సోషలిజమ్ మైలపడితే ఆయన భరించగలరా?

నీరు దొరక్క దాహంతో పీక ఆర్చుకుపోయే అగ్రవర్ణ ఛాందసుడు ప్రాణాలు పోయినా సరే నంటాడుగాని తమ్ము జాతి వ్యక్తి అందించే నీరు స్వీకరిస్తాడా? సోషలిస్టు ఛాందసత్వం కూడా అలాంటిదే దేశంలో ఎరువుల ఉత్పత్తి మన అవసరాలకు చాలకపోయినా సరే పెంచే శక్తి ప్రస్తుతానికి మనకు లేకపోయినా సరే. ఆహారోత్పత్తి దెబ్బ తింటున్నా సరే, ఎరువుల బ్లాక్ మార్కెటు దారుణస్థాయికివచ్చి రైతులు యాతన అనుభవిస్తున్నా సరే. ఫ్యాక్టరీల సత్వరనిర్మాణానికి అమెరికన్ వ్యాపారస్థులు మట్టుకు అడుగుపెటకూడదు స్పటికం వంటి మనసోషలిసు ఆదర్శం మలినమవుతుంది!

అమెరికన్ ధనసహాయం, గోధుమల సహాయం—అవి మన సోషలిజాన్ని కలుషితం చేయడంలేదా? వీరసోషలిస్టుల వాదనలు విచిత్రంగా ఉంటాయి

పోనీ. ఎరువుల ఉత్పత్తికి మార్గాంతరమేమిటి? ఆహార ధాన్యాల అధికోత్పత్తిని ఎలా సాధించాలి? వివరమైన పథకాన్ని మాలవ్యా గారు చెప్పలేరు సోషలిస్టు సూత్రాలను కాపాడడ మెలాగనే మధనలో పడి అంత కన్న ముందు ప్రజల్ని ఆకలిబాధ నుండి కాపాడడ మెలాగనే "అల్ప సమస్య"ను ఆయన విస్మరిస్తున్నారు. సిద్ధాంత వీరులతో వచ్చిన చిక్కే అది.

శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీమతి శారదాముఖర్జీగారల విమర్శలు కూడా ఆకాశ మార్గాన్నే అనుసరించాయి రసాయనిక ఎరువుల సమృద్ధి ఒక్కటే సమస్యను పరిష్కరించబోదని మిశ్రా ఉవాచ. అలాగని ఎవరన్నారు? ముఖ్యమైన అవసరాలలో ఎరువులొకటి వాటి ఉత్పత్తి అధికం చెయడంకోసం సుబ్రహ్మణ్యంగారు ప్రయత్నించడంలో అనుచితమేమున్నది? కుతర్కానికి, సహేతుక విమర్శకూ తేడా ఉందనేది మిశ్రాగారు మరిచిపోయారు

శ్రీమతి శారదా ముఖర్జీ ప్రసంగం ఇంకా రక్తి దాయకంగా ఉంది. దేశరక్షణకు సైన్యాలను ఏర్పాటు చేసినట్లు వ్యవసాయోత్పత్తికి "కిసాన్ సైన్యం" అనే శాఖను ఏర్పాటుచేసి తర్ఫీదు నిచ్చి రంగంలోకి దించాలని ఆమె సూచించారు పైమానికదళం పూర్వపు అధిపతి స్వర్గీయ ఎయిర్ మార్షల్ ముఖర్జీ భార్య శ్రీమతి శారద మాధిగా తెలియదు గాని శ్రీమతి విజయలక్ష్మిపండిత్‌కు అత్తవారితరపుబంధువంటూరు.

జాతీయ నిర్మాణ కృషి

జాతీయత ఫలితంగా జాతి ఉద్భవించలేదు. ఏకజాతిగా రూపొందాలన్న భావం గల ప్రజలు తమకు పుష్కరించిన జాతీయాశయాలను రూపొందించుకున్నారు. మన స్వాతంత్ర్యోద్యమం తొలిదశలో. మనందరిజాతి భారత జాతి అని మన రాజకీయ నాయకులు ఉద్ఘాటించారు. మన దేశంలో అనేక భాషలు మతాలూ. విశ్వాసాలూ. సంస్కృతులూ వున్నాయనీ. మనందరిదీ ఒకే జాతి కాదని మన అప్పటి పాలకులు వాదించారు. భారతీయులందరిదీ ఒకే జాతి కాదన్న వారి వాదం ప్రపంచంలో చాలా దేశాలకు వర్తింపచేయవచ్చు.

మనకు స్వాతంత్ర్యం రాక పూర్వం మనలో విన్నమైన కోర్కెలూ ఆసక్తులూ వుండేవి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత, మన ఆశయాలకనుగుణంగా,

ప్రొఫెసర్ ఎం. ముజీద్

మన జీవన విధానాన్ననుసరించి జాతీయతను తీర్చిదిదుకునే హక్కు. అవకాశం లభించాం.

భగవంతుని వరం మూలంగాగాని. ప్రకృతి ప్రసాదంగాగాని జాతులుద్భవించవు. ఒక కుటుంబంలోని వారిమధ్యగల బాంధవ్యాలే విస్మరించదంజరుగుసంబంధతున్నది. మన మందరం ఒకే జాతిగా వుండితీరాలని చరిత్రగాని. భూగోళంగాని మనలను బలవంతం చేయడంలేదు. మనం ఒక జాతిగా రూపొందడానికి భూగోళం, చరిత్ర, శీలాన్ని వైతిక బలాన్ని మనకు సమకూర్చగలవు. ఒక జాతిగా రూపొందాలన్న భావన ముఖ్యం.

రెండు వందల సంవత్సరాందట జిన్ జాక్వి రూసో అన్న ఫ్రెంచి దేశస్తుడు. ప్రతి మానవుడూ తన సమాజ హక్కులను సంఘ శ్రేయస్సుకోసం వదులు కోవాలని ఒక సిద్ధాంతం ప్రతిపాదించారు ప్రజలలో అత్యధికుల అభిప్రాయమూ కాదు. లేక వ్యక్తుల అభిప్రాయాల సారాంశమూకాదు. సంబంధపట్టవ్యక్తుల అనుబంధాలని మాత్రమే యిక్కడ అర్థం చెప్పుకోవాలి. విచ్ఛిన్నకర పోకడలను అరికట్టే శక్తి అన్నమాట

మానవులు ప్రభుత్వాలను అడిపోసుకుంటూనే వారికి విధేయులై వుండడం మనకు తెలుసు. అధిక సంఖ్యాకులుకూడా విడివ్యక్తివలెనే. తప్పులు చేయడం సహజమని మనకు తెలుసు మనుష్యుల సంఖ్యకాదు ముఖ్యం. వారి నడత ప్రధానం. సత్యాన్నీ. న్యాయాన్నీ పాటించినవాడే నిజమైన దేశభక్తుడు. ప్రజల శ్రేయస్సు ప్రధానమటూ తనకు తోచినవిధంగా వ్యవహరించేవాడు దేశభక్తుడుకాడు.

అందువల్ల ఏకొందరు వ్యక్తులో లేక పార్టీలో కాక ప్రజలందరిపట్ల మన విశ్వాసం పెంపొందాలి. అప్పుడే మనం అతి విషమ పరిస్థితులలోనుంచి సైతం బయటపడడానికి అవకాశం వుంటుంది. సంఘపట్ల వ్యక్తుల సంబంధ బాంధవ్యాలమా నిరంకుశులూ, దమన నీతిని పాటించేవారూ నాశనం చేయజాలరని ఆయన అన్నారు. అట్టిభావం ప్రజలలోనే లోపిస్తే, శాంతిమాన, ఆనందం ధాలు పటాపంచలై పోవడానికి అవకాశం ఎక్కువగా వుంది. కాకపోతే, దేశాలూనాగరికతలూచెక్కు చెదరకుండా శాశ్వతంగా నిల్చివుండేవి. అరబ్బీ చరిత్రకారుడు ఇబిసీఖలూదన్ మరో కొత్త సిద్ధాంతాన్ని ప్రవచించాడు. రక్తసంబంధంతో కూడిన అనుబంధమే దేశాల ప్రగతికి పతనానికికారణమని ఆయన నిరూపించాడు. స్వీయ రక్షణకు, చలామణికి అధికారాన్నీ. సౌభాగ్యాన్నీ చేజిక్కించుకోడానికి అవిరామైన బృంద భావం అత్యవసరమన్నాడు.

ఈవాడు మనం ఏదేశ ప్రజలను పరిశీలించినా వర్గ ప్రయోజనాలు ఆసించే వర్గాలు పెద్దవి, చిన్నవి కనిపిస్తాయి. దేశంపట్ల ప్రేమ విశ్వాసాల ఫలితంగానే జాతి సమైక్యత సాధ్యమౌతున్నది. వర్గాలు, పార్టీలు వుండడం సహజమే. వాటిమధ్య సంఘర్షణలు రావడం సహజమే.

భారత జాతి తీరు తెన్నులు

మనదేశంలో భాషా వర్గాలు. మత వర్గాలు, సాంస్కృతిక వర్గాలూ వున్నాయి. ఆయావర్గాల సంప్రదాయాలు ఆవర్గాలకు ఒక ప్రత్యేకతను సంతరించిపెట్టాయి. ఆర్థిక, సాంఘిక, సిద్ధాంతాల ప్రాతిపదికపై ఏర్పడిన వర్గాలూ వున్నాయి. ఈవర్గాలన్నిటికి రక్షణ కల్పించి వాటన్నింటినీ ఒక జాతిగా రూపొందించే అవకాశాలు కల్పించిన మన రాజ్యాంగం వుంది.

మన జాతిగూడ ఇతరజాతుల వంటిదే మనకు సుదీర్ఘమైన చరిత్ర వుంది. విడిపాడలాని సహజత్వం వుంది. ఇతర జాతుల గుణగణాలను మనపై బలవంతంగా రుద్దితే ప్రయోజనంలేదు.

స్పర్థలు. యుద్ధాల ఫలితంగానే పశ్చిమదేశాలలో జాతీయత సిద్ధించింది మనదేశంలో పాలకుల మధ్య జరిగిన యుద్ధాలు జాతి సమైక్యతకు భగ్నం చేశాయి. యూరప్‌లోని వివిధదేశాల ప్రజలు. ఒకరిమీద ఒకరు చేసిన ఘోరాలను మనకుమనంగా సృష్టించుకున్నాము మానసిక బలాన్ని పెంపొందించుకోదల్చిన ప్రతి భారతీయుడూ. దేశ చరిత్రను విస్మరిస్తే సాధ్యంకాదు, ఆయన మతతత్వానికీ కుల తత్వానికీ, మతదురాభిమానానికీ. గురి అయినాడు. ఆ లక్షణాలను ప్రదర్శించేవారు మన దేశంలో హిందువులుహిందువులుగానూ ముస్లింలు ముస్లింలుగానూ శత్రువులుగా నే వుండిపోయారు మన మందరం భారతీయులమన్న భావన మనలో పూర్తిగా కలిగినప్పుడు మన దేశమెంత సువిస్తారమో మన వ్యాపారాలు. మనస్సులూకూడ అంత విస్తరిస్తాయి.

రాత్రి. పగలు ఋతువులూ భూమి ఆకాశం, నెట్లు. పుష్పాలూ నైసర్గిక స్వరూపం మానవుడికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. అవన్నీ తనవే అన్న భావం కలుగుతుంది. మానవుడు సమశ్రేయోభిలాషి అని అవన్నీ ప్రకటిస్తాయి తన దేశంపట్ల ప్రేమాభిమానాలు వృద్ధిచెందుతాయి. తన కర్తవ్య నిర్వహణకు అవసరమైన శక్తిని యివ్వమని భగవంతుణ్ణి ప్రార్థన చేసినప్పుడు యువకుల కళ్ళలో జీవిత మధురానుభూతులు స్పష్టంగా గోచరమౌతాయి

(ఆకాశవాణి సౌజన్యంతో)

రష్యా, అమెరికా కలిసి తనపై కుట్రచేస్తున్నట్లు చైనా ఆరోపణ

హాంగ్ కాంగ్ ఫిబ్రవరి 11

సోవియట్ రష్యా అమెరికాతో మిలాకతై చైనాకు వ్యతిరేకంగా ఐక్య సంఘమను ఏర్పాటు చేస్తున్నదని చైనా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతపత్రిక "రెడ్ ఫ్లాగ్" ఆరోపించినది.

లాల్ బహదూర్ శాస్త్రి అంత్యక్రియల సందర్భంలో భారత దేశానికి వచ్చిన రష్యా ప్రధాని కోసిగిన్, అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ న్యూఢిల్లీలో భారత నాయకులతో సమావేశమై చైనాకు వ్యతిరేకంగా ఐక్య సంఘటన నిర్మాణానికి పూనుకోవాలని నిర్ణయించారని "రెడ్ ఫ్లాగ్" ఆరోపించినది.

రష్యా, జపాన్లు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలుకూడా ఇందుకు నిదర్శనమని,రష్యా, అమెరికా, జపాన్లు ఒక ముఠాగా తయారైనవని "రెడ్ ఫ్లాగ్" ప్రచురించిన ఒక వ్యాసంలో పేర్కొన్నారు.

చైనా కొరియాలకు వ్యతిరేకంగా ఆసియాలో వివిధ ప్రాంతాల విప్లవోద్యమాలకు వ్యతిరేకంగా రష్యా-అమెరికా జపాన్ల ఐక్య సంఘటన నిర్మాణంలో రష్యా తనవంతు భాగ్యతను నిర్వహించడానికి పూనుకున్నదని "రెడ్ ఫ్లాగ్" విమర్శించినది.

నాగపూర్ డి. సి. సి. వ్యవహారాలపై దర్యాప్తునకు విజ్ఞప్తి

వెహాల్నానగర్, ఫిబ్రవరి 11 (పి.టి.ఐ)

నాగపూర్ జిల్లా కాంగ్రెస్ సంఘం వ్యవహారాలను గురించి దర్యాప్తు చేయవలసిందిగా మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటిని అదేశించమని బుద్ధనగర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహానంద్ పంతవానే కాంగ్రెస్ అధ్యక్షుడిని కోరారు. శ్రీ కామరాజ్ తన విజ్ఞప్తి అంగీకరించకపోతే మహాసభ వద్దనే నిరాహారదీక్ష ప్రారంభించగలనని ఆయన తెదిరించారు.

ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, ఫిబ్రవరి 11

ఖమ్మంజిల్లాబార్ అసోసియేషన్ 1966 సంవత్సరానికిగాను యీ క్రింద పేర్కొన్న వారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ యస్. [illegible] అధ్యక్షులు శ్రీ పి. రామయ్య ఉపాధ్యక్షులు శ్రీ కె. విశ్వేశ్వరరావు కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరావు సహాయకార్యదర్శి శ్రీ కె. యల్. నరసింహారావు కోశాధికారి

పొట్టకూలిన పిల్ల ఇల్లుకూల్చిన సంఘటన

రాజపిపళా, (గుజరాత్) ఫిబ్రవరి 11

ఉబుసారీ గ్రామంలో ఒక పిల్ల మూలంగా ఇంటికి నిప్పు అంటుకున్నది

లాంతరీ దీపంచుట్టూ ఎగిరి గంతులువేస్తూ ఆడుకుంటూ ఉన్న పెంపుడుపిల్లి లాంతరును క్రింద పడ వేయడంతో కరసనాయిలు చిందిపిల్లికి నిప్పు అంటుకున్నది. నిండుగా అలముకొన్న మంటలతో గాభరాపడిన పిల్లి పరుగెత్తి ఇంట్లో ఒక మూలన్న దూరికుప్పపై పడినది తొలుత దూదికి ఆ తరువాత ఇంటికి నిప్పు అంటుకున్నది

ఆ ఇంటివారు సమయంలో మంటలను ఆర్పివేసి ఇంటికి తమ పెంపుడు పిల్లినీ రక్షించుకున్నారు.

తాష్కెంట్ గురించి భుట్టో ప్రకటన

లాహోర్, ఫిబ్రవరి 11

తాష్కెంట్ ఒప్పందం కాశ్మీర్ సమస్యకు పరిష్కారం కాదని అది సమస్యా పరిష్కారానికి ఒక మార్గం మాత్రమేనని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫికార్ అలీ భుట్టో అన్నారు.

భారత సరిహద్దులో చైనీయులకు స్థిరనివాసంకల్పన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

ఇండియా చైనా సరిహద్దు పొడవున 260 మైళ్ళ స్థిర్ణపు ప్రాంతంలో చైనా ఒక పద్ధతి ప్రకారం కొత్త జనాభాకు స్థిరనివాసం కల్పిస్తున్నది. ఇప్పటివరకు 20 లక్షల మంది చైనీయులను ఈ ప్రాంతంలో స్థిరపరచారట.

నిజామాబాద్‌లో అగ్ని ప్రమాదాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ ఫిబ్రవరి 11

గత మూడు రోజులలోనూ పట్టణంలో మూడుచోట్ల అగ్నిప్రమాదాలు సంభవించాయి. ఆరు గుడిసెలు పరకు రామ ప్రీతి అయినని మూడు సందర్భాలలోనూ అగ్నిమాపకశకటాలు వచ్చి మంటలను ఆర్పివేశాయి.

ప్రజావాణి

కేరళ ప్రజలకు సహాయం

ఆర్యా,

బియ్యం రేషను కాలక కేరళ ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం మన రాష్ట్ర ప్రభుత్వం చేతనైనంత సాయం వారికి చెస్తూనేయుంది. ఉత్తరాదివారు బియ్యం మానివేసి, బాటిని పొడుపు చేసి కేరళకు పంపించటానికి ప్రతినలు పూనుతున్నారు. మన ప్రధాన మంత్రిగారు బియ్యం మానివేసి ఉత్తరాదివారికి మార్గదర్శకులై వారు. నిటన్నిటితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని భాగ్యాములు కొంచెం పెద్ద పెద్ద రైతులు ఆపదలో యున్న కేరళ ప్రజలకు సాయం పడటం చాల అవసరం. వారు ఉదారంగా కొంత ధాన్యాన్ని విరాళ రూపంలో యిస్తే. వారికి కేరళ వాసులెంతో కృతజ్ఞులై యుండగలరు. దేశంలో రాజకీయపార్టీలకు కొదవలేదు. ఈ పార్టీ పెద్దలు పూనుకొని గ్రామ గ్రామాన విరాళ రూపంలో ధాన్యం వసూలు చేసి కేరళకు పంపిస్తే. ఆకలితో అలమటించేవారికి అన్నం పెట్టినట్లుంటుంది. ఈ ధాన్యం రవాణాకు రైల్వే వారు కొంత సహాయం చేస్తే యీ పథకం వల్ల చక్కటి ఫలితాలు కలుగగలవని ఆశించవచ్చు ఆంధ్రప్రభుత్వం కూడా స్వాములు ఉదారతను ప్రోత్సహించగలదని ఆశిస్తున్నాను. ఆంధ్ర భూస్వాములు యిలాంటి ఔదార్యతను ప్రదర్శించటంలో వెనుకంజ వేయరని ఆశిస్తున్నాను.

"విజయశ్రీ"

సికింద్రాబాద్

* * *

నిజామాబాద్‌లో ఆస్తిపన్ను హెచ్చింపు

ఆర్యా,

మనవి ఏమనగా నిజామాబాద్ మున్సిపాలిటీ వారు ఇంటిపన్నులను దారుణంగా హెచ్చిస్తున్నారు. పూర్వము ఇంటిపన్ను రూ 27-00వుంటే ప్రస్తుతము రు. 161-00 పన్నును పేపరు దినికి మేము హుజర్ దారి దరఖాస్తు పెట్టినప్పటికి దానిపై పన్నులకు సంబంధించిన అధికారి ఎట్టి చర్య తీసుకోలేదు. అంతేగాక పరిహేనురోజులలోగ్రొత్తగా విధించిన డబ్బునుకట్టి తిరిగి పిటిషన్ పెట్టుకోమంటున్నారు. వీరు క్రొత్తగా పన్ను వేస్తున్నారని మాకు ముందుగా యేంతమాత్రం తెలియదు. ఇంతడబ్బు అకస్మాత్తుగాకట్టుమంటే మేము ఎక్కడ నుండి తెచ్చికట్టగలము?

కుటుంబపోషణే ఈకరువుకాలములో కష్టంకాగా ఇది గోరుచుట్టుపై రోకటిపోటువలెఉన్నది రూ. 27-00 బదులు రూ 80-00 లేక రు. 40-00 అంటే మేము యేలాగోకట్టకలుగుదుము కాని అకస్మాత్తుగా మాకుకోటినులు నిర్వచేసి ఇంత డబ్బుకట్టమంటే అది అన్యాయం పన్నులు ఇంత ఎక్కువ చేయుటే అలజడికురుపుకు కారణము కాకమున్నది 1963-1964లో రు. 15-00 పన్నులు రు 27-00 రు. 40-00చేసినవారు ఐదు సంవత్సరములు పూర్తికానిదే తిరిగి పన్ను పెంచడం అక్రమము. అన్యాయము.

పన్నులను పెంచడం కూడా న్యాయంగా పెంచలేదు కొన్నిగృహాలు చిన్న వైనా ఎక్కువపన్ను వేయడం పెద్ద వైనా తక్కువ పన్ను వేయడం జరిగినట్లు కనిపిస్తున్నది ముదిరాజులేటి వారు పరిస్థితులను పునః పరిశీలన చేయించగల అవసరం.

బాలగౌడ

నిజామాబాద్

* * * *

విద్యానగర్ పోస్టాఫీసు

ఆర్యా

విద్యానగర్ జనరల్ పోస్టాఫీసు అభివృద్ధి నెదిన ప్రాంతం. అక్కడ పోస్టాఫీసు ఉన్నదీలేనిది అది చిన్నది. ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1 గంటవరకు మాత్రమే తెరచియుంటుంది మనియార్డరు పార్సిలు లు [illegible] పుటాయి మరొకరోజువరకు కారణమేమిటో తెలియదు. ఈ పోస్టాఫీసును కాస్త అభివృద్ధిచేసి టెలిగ్రాములు [illegible] తీసుకునేటట్లు చేయుమనే అధికారులకు విజ్ఞప్తి పనిచేయు సమయములు [illegible] పెంచి ఇక్కడి పౌరుల ఇబ్బందులు తొలగిస్తారని ఆశిస్తాను

ప్రతాపశేషశాయి

విద్యానగర్

* * *

బస్సుస్టేజి వద్ద షెల్టర్ నిర్మాణానికై విజ్ఞప్తి

ఆర్యా

వరంగల్ జిల్లా జనగామ తాలూకాలోని పదహారవమైలు బస్సు స్టాండు నుండి సుమారు 13గ్రామముల ప్రజలు 1 సలాఖ్ పూర్ 2 మర్మాముల 3 లేవర్తి 4 పెలిందపల్లి 5 ఎట్కూరు 6. జాగారము. 7. బి. తేరు 8 లక్ష్మాపురము 9. విరన్న పేట 10 [illegible] 11 [illegible] 12 ఈరెడ్డిపల్లి జనగామకు ఆలేరుకు సిద్దిపేట మరితర ప్రాంతములకు వెడుతుంటారు ఈ స్టాండు నుండి ఆదివిమధ్యలో ఉన్నది గ్రామాలకు సుమారు రెండుమూడు మైళ్ళదూరంలో అదిఉన్నది షెల్టరు లేని కారణముచే వేసవి వర్షా కాలములలో ప్రయాణికులకు ఎండ వానలవలన చాల కష్టమగుచున్నది. కాబట్టి ఆర్. టి.సి. వారు ప్రయాణికుల సౌకర్యార్థమై వెయిటింగ్ షెడ్ నిర్మించగలరని కోరుచున్నాము.

జి. రాజపతిముదిరాజ్

మర్మాముల

* * *

పల్లెప్రాంతాలలో బ్లాక్ మార్కెట్

ఆర్యా

పల్లె ప్రాంతాలలో కంట్రోలు వస్తువుల బ్లాక్ మార్కెట్ జరుగుతుంటే ఎవరూ పట్టించుకోవటం లేదు. గ్రామాలలో తనిఖీచేస్తే బ్లాక్ మార్కెట్ ఎంతగా వ్యాపించినదీ స్పష్టంకాగలదు ప్రత్యేకించి మా ప్రాంతంలో కంట్రోల్ వస్తువులను అధికధరలకు అమ్ముడాన్ని అధికారులు అరికట్టాలని ప్రార్థన.

ఎమ్. జి. మూర్తి.

కె. రత్నం.

ఎల్. ఆర్. రెడ్డి

కొంగరకలాన్

త్వరలో ఢిల్లీకి అమెరికా ఉపాధ్యక్షుని రాక

వాషింగ్టన్, ఫిబ్రవరి 11 (ఎ.ఎఫ్.పి)

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నైగాన్ సందర్శన,కార్యక్రమం పూర్తికాగానే వియన్‌టైన్, కరాచీ, న్యూఢిల్లీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సందర్శిస్తారని "వైట్ హౌస్" వేడుకపటించినది.

వియత్నామ్ సమస్యపై భారత నాయకులతో చర్చలు జరిపే టప్పుడు కెనెడా సభను తిరిగి ఏర్పాటుచేసే విషయమై హంఫ్రీ మాట్లాడగలరని వైట్ హౌస్ ప్రతినిధి తెలియచేశారు.

మళయాళ మహిళ అనర్గళోపన్యాసం

నెల్లూరునగర్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ)

కేరళ ఆహార పరిస్థితి గురించి శ్రీ. పి. సి. పి. కార్యదర్శి శ్రీమతి ఎమ్. కమలం నేడు కాంగ్రెస్ విషయ నిర్ణయ సభలో అనర్గళంగా మళయాళంలో వివరించారు.

శ్రీమతి కమలం మళయాళంలో ప్రసంగం ప్రారంభించినప్పుడు అది యే భాషో తెలియక పలువురు దెబ్బగేట్లు. పత్రికాప్రతినిధులు కూడా కొంచెంసేపు తికమక పడ్డారు.

పత్రికాప్రతినిధులు గ్యాలరీలో పలువురు కేరళీకులు కేరళ విలేకరులను అడిగి ఆమె ప్రసంగం గురించి తెలుసుకోవలసి వచ్చింది.

"18 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాతకూడా కనీసావసరాలను తీర్చలేకా అని కేరళప్రజలు అడిగితే ఏమని చెప్పమంటారు? సామాన్యులాల్లన ఒక కార్యకర్తగా ఈ మాట అడుగుతున్నాను" అని అన్నారు.

ఆమె ప్రసంగం ముగిసినప్పుడు కర్తులు ప్రశంసాపూర్వకంగా హర్షధ్వానాలు చేశారు

శాంటో డొమింగోలో పోలీసులు, ప్రజల మధ్య సంఘర్షణలు

శాంటోడొమింగో ఫిబ్రవరి 11 రాయిటర్

[illegible] శాంటోడొమింగోలో [illegible] [ill

వాణిజ్యభూమి

నగరస్టాక్ మార్కెట్‌లో నిజామ్ సుగర్స్ పేర్ల ధర తగ్గుదల

హైదరాబాదు ఫిబ్రవరి 10 నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి వారి రోజువారీ వ్యాపారంలో నిజామ్ సుగర్స్ వాటాల ధర ఒక్కసారిగా తగ్గిపోయింది. గత ముగింపు ధర రు8-40 కాగా నేటి ముగింపు ధర 68-00

మిశ్రమ జాబితాలోని తుంగభద్రా ఇండస్ట్రీస్ వాటాల ధర మాత్రం 25 పైసలు పెరిగింది.

ముగింపు ధరలు (ఫిబ్రవరి 11)

ఆర్డినరీ వాటాల జాబితా:-

టెక్స్‌స్టయిల్స్ అజమ్‌జాహి 44-00 డి.బి ఆర్ .72-50. ఎమ్.ఎస్.కె 1-87 సిర్ సిల్క్ 5-00 ఉస్మాన్ షాహి 44-00. సూర్యలక్ష్మి 10-00 ఎమ్మెస్ మూర్ స్పిన్నింగ్ 100-00 పెన్‌గన్ టెక్‌స్టయిల్స్ 100-00 తెలంగాణా స్పిన్నింగ్ 10-00. విజయ స్పిన్నింగ్ 7-50 ఆంధ్రాకాటన్ 75-00

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 10-04

సుగర్స్:- నిజామ్‌సుగర్ 68-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ స్యూటికల్స్ 15-00; కెమికల్ ఫెర్ట్ లైజర్స్ 7-50. బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40. కోరమాండల్ ఫెర్టి లైజర్స్ 10-12: హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది. 50,00

మిశ్రమ జాబితా:-

సింగరేణి కాలరీస్ 8-40: వజీర్ సుల్తాన్ 30-85 తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-25, రోలర్ ఫ్లోర్ 5-75: అస్బెస్టాస్ సిమెంట్ 87-00: పోటరీస్ 12-00 పవ్వంసిమెంట్స్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ 100-00. ఇండియన్ డెటోనేటర్స్ కొంత భాగం చెల్లించినది, 50-00 ఆటోఫిన్ లిమ్‌టెడ్ 40-00

ఇంజనీరింగ్స్.- ఆల్విన్ మెటల్స్ 10-25. హైదరాబాదు కవర్స్ ఫ్యాక్టరీ 20-00. కొంతభాగం చెల్లించినది 7-50 మోటెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రా ఫౌండ్రి 10-00

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1976) 88-00 4 1/2 శాతం (1974) 88-00, 4 1/4 శాతం (1970) 88-00 (1972) 88-00 4 శాతం (1967) 94-00 (1968) 94-00 (1969) 92-00, (1971) 86-00, 5 1/2 శాతం (1977) 93-00

హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00 (1968) 97-00, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00 (1977) 93-00.

డిబెంచర్లు.- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

ప్రిఫరెన్స్ షేర్లు:-నిజామ్‌సుగర్ 5 శాతం 18-75 నిజామ్ సుగర్ 4 శాతం 15-00 సిర్పూర్ పేపర్ 6 శాతం 78-52; సిర్ సిల్క్ 6 శాతం 125-00. వజీర్ సుల్తాన్ 7 శాతం 87-50 పవ్వమ్ సిమెంట్ 9.8 శాతం 100-00 ఎమ్మెస్ మూర్ స్పిన్నింగ్ 9.8 శాతం 100-00 సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00 పెన్‌గన్ టెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00, ఆంధ్రా పాలిటి 9.5 శాతం 100-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00 విజయ స్పిన్నింగ్ 9.5 శాతం 50-00. ఆంధ్రా కాటన్ మిల్స్ 9.5 శాతం 60-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00. ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 220-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి. ఫిబ్రవరి 11

అముదాలు (పిపిల్) ప్రారంభ ధర 102-25 గరిష్ట ధర 102-75 ముగింపు ధర 102-50

వేరుసెనగ రెడి 78-00.

వేరుసెనగ మూసె రెడి 34-70

హైదరాబాద్. ఫిబ్రవరి 11

రెడీధరలు:-

అముదాలు 110-50

అముదం 23-75.

వేరుసెనగ 134-00

వేరుసెనగ మూసె 34-25,

వేరుసెనగ కేకు 32-00

యూనిట్ రేటు

బొంబాయి. ఫిబ్రవరి 11

రేపటినుంచి (12వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర: 10-15 తిరిగి కొను గోలు ధర: 10-00

ప్రత్తి మార్కెట్

బొంబాయి. ఫిబ్రవరి 11

ఎ. సి. సి. విదర్భ ఎమ్ పి. వికర్ (మార్చి) ప్రారంభధర 883-00 గరిష్టధర 883-25 కనిష్టధర 881-50 ముగింపు ధర 882-25. (మే) 891-00

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు ఫిబ్రవరి 11

మద్రాసుస్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం చురుకుగా సాగి ధరల పెరుగుదల చూపింది

సుగర్స్‌లో దక్కన్ సుగర్స్ వాటాలలో క్రిందటి ముగింపు ధరలస్థాయిలోనే వ్యాపారం జరిగింది.

పాటరీస్‌లో పెరియకరమలై వాటాల ధర 8 పైసలు పెరిగింది

టెక్‌స్టయిల్స్‌లో సౌత్ ఇండియా సికోత్ వాటాల ధర 1-25 తిరువాన్కూరు రేయాన్స్ వాటాల ధర 20 పైసలు పెరిగాయి.

మిశ్రమ జాబితాలో ఆలోక్ లీల్యాండ్స్ 10 పైసలు ఇండియా సిమెంట్స్ 9 పైసలు పెరిగాయి

(ముగింపుధరలు ఫిబ్రవరి 11)

దక్కన్ సుగర్స్ 8-70 బ్రూమౌంటెన్ 2-00. కొచిన్ మలబార్స్ 7-05 కన్నాలిడేటెడ్ కాఫీ 26-15 పెరియకరమలై 3-86 లక్ష్మి 114-50 మదుర 29-00. భారత్ ఇండియా విసికోత 105-75. తిరువాన్కూరు రేయాన్స్ 15-20 అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-50 ఆలోక్ లీల్యాండ్స్ 5-65. దాల్మియాసిమెంట్ 11-85. ఇండియా సిమెంట్స్ 4-92 మెట్టూర్ కెమికల్స్ 11-10.

సగరుజాబితా:-

సెక్యూరిటీలు: భారత ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985 98-00 4 1/2 శాతం (1986) 99-90 మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970) 92-80. 4 1/4 శాతం (1972) 88-00 4 1/2 శాతం (1974) 87-50.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 145-00 ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 137-00. పంజాబ్ నేషనల్ బ్యాంకు 19-87.

సుగర్స్:-ఆంధ్రా 10-70. కావేరి 84-25 ఇ.ఐ.డి 27-00. కె.సి.పి 20-50 మైసూరు 16-25.

రబ్బర్స్:-కైలాస్ 5-15, మలంకరా 18-12. రాజగిరి 23-55, వైకుంఠం 84-20.

టీ:-దేవహోలా 23-50, హైలెబురియా 13-12, హైల్యాండ్ 14-92 నాన్‌మఖ్ 24-75 పార్క్‌సైడ్ 23-72. పీర్ మేడ్ 23-25. యునైటెడ్ నీలగిరి 18-25.

కాఫీ: - కాఫిల్యాండ్స్ 18-70. రాజేంద్ర 11-75.

టెక్‌స్టయిల్స్:- పెంగుయిన్ రుబ్బర్స్ 220-00. బకింగ్ హామ్స్ 220-00. కోయంబత్తూరు కాటన్ 145-00. కోయంబత్తూరు వాటర్ 175-00 ధనలక్ష్మి 172-00. మెట్టూరు 179-00 ప్రీమియర్ 248-00 రాజలక్ష్మి 68-00. వసంత 188-00 వెంకటేశ్ 134-00.

సిమెంట్స్:- పరిస్పా 10-25.

కెమికల్స్:- ఫ్యాక్ట్స్ 4-40. తిరువాన్కూరు కెమికల్స్ 17-62

ట్రాన్స్పోర్టర్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ 158-00.

మిశ్రమజాబితా:- బిన్నీ 252-00. కార్బొరండమ్ 165-20. మద్రాస్ రబ్బర్ 6-20. ప్యారీస్ కన్ఫెక్షనరీ 2-62 రాలీ ఇండియా 114-00 టెక్‌స్టూల్స్ 95-00. యునైటెడ్ బ్రెవరీస్ 18-25 వెస్టర్న్ ఇండియా స్టీయువర్డ్స్ 162-00.

సగరుమార్కెట్

తె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల తూకం

శుక్రవారం, 10-2-1966

పసుపు	80-00	118-00
కందులు	77-00	82-00
ఎర్రకందులు చిం	67-00	70-00
పెసలు	84-00	85-00
మినుములు	78-00	81-00
శనగలు	108-00	114-00
ఉలవలు	64-00	65-00
తైదలు	65-00	66-00
జొన్నలు	37-00	45-00
మిర్చి	150-00	290-00
చింతపండు	90-00	166-00
ఉల్లిగడ్డ	18-00	23-00
గోధుమలు	182-00	185-00
ఎర్రగోధుమలు	119-00	120-00
మర్క గోధుమలు	118-00	120-00
కుసుమలు	9 -00	92-00
నువ్వులు	165-00	165-00
యిలాతిదలకుచిం	122 00	132-00
వేరుపప్పు	118-00	192-00
అముదాలు	106-00	110-00
ప్రత్తిగింజలు	64-00	65-00
పెద్దకందిపప్పు	106-00	107-00
చిన్నకందిపప్పు	93-00	95-00
మినప పప్పు	100-00	102-00
పెసరపప్పు	117-00	119-00
గరిసెనగపప్పు	70-00	80-00
పనియాలు	220-00	240-00
బూరె(10కిలో)లు	33-50	34-00

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 10-2-1966

కాండి రెడి	388-00
పసుపు	385-00
పుదీన	91-00
పాదరసం	8700
కర్పూరం	26-50
మిరియాలు	201-00
కొబ్బరి మూసె	50-25

నూనెగింజలు రెడి

వేరుసెనగ పెద్దవి	78-00
నువ్వులు	79-50
కొరమాండల్ రెడి	82-00
అవిసె చిన్నవి	64-00
అవిసె పెద్దవి రెడి	68-25
అవిసెమూసె రెడి	28-50
అముదాలు (మద్రాసు)	50-00
అముదాలు పెద్దవి	49-00
వేరుసెనగ మూసె	34-70
అముదం (మొదటి)	24-50
అముదం (రెండవ)	22-50

ఉస్మానియా ఉద్యోగుల కోర్కెల పరిశీలనకు అధికారుల అంగీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 11

గత సోమవారం నాడు "పనిమానివేతదినం" జరిపిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగులలో కొన్నింటిని సదాలోచనగా పరిశీలించడానికి యూనివర్సిటీ అధికారులు అంగీకరించారు.

యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ జి వెంకటస్వామి నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు చెప్పారు యూనివర్సిటీ అధికారులతో సంఘం రాగల సమావేశంలో అనుమతిపొందిన అనంతరం ముందు నేడినుండి అమలులోకి వచ్చే విధంగా ఉద్యోగులకు కొత్తవేతనాల స్కేళ్ళను అమలు పరచగలమని వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి.ఎస్ రెడ్డి మరికొంతమంది సిండికేట్ సభ్యులు తమకు హామీ ఇచ్చారని శ్రీ వెంకటస్వామిస్వామి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం కొత్తవేతనాల స్కేళ్ళను 1968 నవంబర్ 1వ తేదీ నుండి అమలుపరచగా 1961 ఏప్రిల్ నెలనుండి యూనివర్సిటీ అధికారులు దానిని అమలుపరచారని 1968 నవంబర్ నుండి జాప్యమెత్తడం చెల్లింపులాలని ఉద్యోగులు కోరుతున్నారని శ్రీ వెంకటస్వామి చెప్పారు

ఉద్యోగుల పిల్లలకు విద్యాసౌకర్యం వైద్యకర్చుల చెల్లింపు సీనియారిటీ ప్రాతిపదికగానే ప్రమోషన్లు ఇవ్వడం లేదా రెటరీ ఆఫ్ ఇండెక్ట్ల వేతనాలను పెంచడం వంటి అంశాలను కూడా ఉదారంగా పరిశీలించ గలమని వైస్-ఛాన్సలర్ హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

అధికారులు ఇచ్చిన హామీలను పరిశీలించి భావికార్యక్రమం నిర్ణయించుకోవడానికి గాను ఉద్యోగుల సంఘం నేటి సాయంత్రం సమావేశమౌతున్నదని కూడా ఆయన చెప్పారు.

ఇండియాకు సహాయం చేయాలని ప్రపంచ దేశాలకు ఢాంట్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి ఫిబ్రవరి 11 (యు ఎన్ ఐ.టి ఐ)

తీవ్రమైన ప్రస్తుత ఆహార కొరత పరిస్థితులను ఎదుర్కోవడంలో భారత దేశానికి సహాయం చేయవలసినదిగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రపంచ ఆహార సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి ఆర్. సేన్ నేడు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో దాదాపు కాటక పరిస్థితిని తొలగించడానికి తమకు చేతనైనంత సహాయాన్ని అన్ని దేశాలు అందించగలవనే ఉథాంట్ డాక్టర్ సేన్ అభావం ప్రకటించారు.

ఢాంట్ ప్రకటన వూర్తిపాఠాన్ని నేడు సమితి మాచార కేంద్రాలు విడుదల చేశాయి. ఈ విజ్ఞప్తిని ప్రపంచమంతటా వివిధ రేడియో కేంద్రాలనుండి ప్రసారం చేయడానికిగాను టేప్ రికార్డ్ కూడా చేశారు.

భారతదేశంలోని 7 రాష్ట్రాలలో సుమారు 10 కోట్ల మంది ప్రజలు కరువు పరిస్థితులలో జీవిస్తున్నారని 50-60 లక్షల మందికి తక్షణ సహాయం అందవలసి ఉన్నదని ఆవిజ్ఞప్తిలో పేర్కొన్నారు

ఆహారధాన్యాలు. పాలపొడి, తినదగ్గ దారాలలో ఉపయోగించే చమురు పదార్థాల వంటి ఆహార పదార్థాల సహాయం, ఎరువు ఆహారధాన్యాలు కొనుగోలు చేయడానికై దీర్ఘకాలిక సహాయం అందించేయవలసినదిగా ఢాంట్ విజ్ఞప్తి చేశారు

ఆహారధాన్యాల నిత్యర రవాణాలో కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గత కొన్ని వారాలుగా ఉథాంట్ ఈ విషయంపై భారత ప్రభుత్వంతోనూ ఇతర దేశాలతోనూ సంప్రదింపులు జరుపుతూ ఉన్నారు.

ఆహారశాఖా మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం గత డిసెంబర్‌లో అమెరికా వెళ్ళినప్పుడు ఈ ప్రతిపాదన గురించి ఉథాంట్‌తో చర్చించారు. ఆ తరువాత ఉథాంట్ ఈ ప్రతిపాదనపై అమెరికా కెనడాలతో సంప్రదింపులు జరిపారు

ప్రపంచంలో వివిధ దేశాలు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో భారతదేశానికి ఆహారధాన్యాల సహాయం అందించాలని అమెరికా కోరుతూ ఉన్నది

చర్చిల అంతర్జాతీయ మండలి కృషి

జెనీవా: భారత దేశంలో ఆహార కొరతకు మూల కారణాలను నివారించడానికి 30 లక్షల డాలర్లు (దాదాపు కోటి 50 లక్షల రూపాయలు) సహాయం చేయాలని చర్చిల అంతర్జాతీయ మండలి తన సభ్యులకు విజ్ఞప్తి చేయనున్నదని నిన్న ఇక్కడ ప్రకటించారు.

మూడు రోజులుగా ఇక్కడ జరుగుతూ ఉన్న ప్రపంచ చర్చిల మండలి వార్షిక సమావేశంలో పై విధంగా నిర్ణయించారు.

భారత దేశానికి బియ్యం పాలపొడి విరివిగా సరఫరా చేయాలనీ, వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని కూడా అందజేయాలని చర్చిల అంతర్జాతీయ మండలి తన శాఖలను అభ్యర్థించినది

భారత దేశంలో నీటి పారుదల సౌకర్యాల అభివృద్ధి. బావుల త్రవ్వకం భూములను సేద్యార్హం చేసే కార్యక్రమాలకు పైన చెప్పిన 30 లక్షల డాలర్ల నిధిని వినియోగిస్తారని ప్రపంచ చర్చిల మండలి జారీచేసిన ఒక ప్రకటనలో తెలియజేశారు

భారత దేశంలో వివిధ చర్చిల ఆధ్వర్యంలో ఇప్పటికే నిర్వహిస్తూ ఉన్న వ్యవసాయ పరిశోధనా కార్యక్రమాలను ఈ కార్యక్రమంతో విస్తృతం చేయడం జరుగుతుందనీ, కొత్తగా పరిశోధనాస్థలను ప్రారంభించడం జరుగుతుందని ఈ ప్రకటనలో తెలియజేశారు.

ఖాదీబోర్డు వ్యవహారాల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘ నియామకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామపరిశ్రమల బోర్డు వ్యవహారాలను పరిశీలించడానికి రాష్ట్ర మంత్రివర్గం ముగ్గురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

బోర్డు చైర్మన్ శ్రీ అనగాని భగవంతరావు ఈవిషయం తెలుపుతూ బోర్డు స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థగా పనిచేయాలా లేక ప్రభుత్వశాఖగా వ్యవహరించాలా ఉపసంఘం నిర్ణయించగలదని చెప్పారు.

ఈ ఉపసంఘంలో ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, సహకార మంత్రి శ్రీ తోటరామస్వామి, న్యాయ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సభ్యులు బోర్డు ఇప్పుడు కావడానికై చే స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థనే కాని, ప్రభుత్వం సాధారణ నిత్యనైమిత్తిక వ్యవహారాలలోకూడా అడుగడుగునా జోక్యం చేసుకొంటూ ఉంటుంది – అని శ్రీ భగవంతరావు అరోపించారు. బోర్డు సిబ్బంది, వ్యవస్థకయ్యే వ్యయంలో 50శాతం ప్రభుత్వం భరిస్తుంది. తక్కిన 50శాతం అఖిలభారత ఖాదీకమిషన్ భరిస్తుంది

గతంలో బోర్డుకువచ్చిన నష్టాలు ఇకముందు రాగల నష్టాలకార్యతను ఉపసంఘం నిర్ణయించవలసి ఉంటుందని శ్రీ భగవంతరావు అన్నారు. బోర్డుకు రావలసిన 35లక్షల బాకీవిషయం ఏం చేయాలో ఈఉపసంఘం సూచించాలని ఆయన అన్నారు.

అనులుపనిచేయని సొసైటీలగురించి సంచేయాలో కూడా ఉపసంఘం సూచించాలని ఆయన అన్నారు. మొత్తం 905 సొసైటీలలో 340 సొసైటీలు పనిచేయనటువంటివని ఆయన తెలిపారు.

బోర్డునిబంధి వ్యవస్థప్రభుత్వోద్యోగులలో సరిసమానమైన వేతనాల స్కేళ్లు కూడా మంత్రివర్గ ఉపసంఘం సూచించాలని ఆయన అన్నారు.

బోర్డుఇచ్చే రుణాలను నేరుగా ఇవ్వాలా లేక పంచాయతీసమితుల ద్వారానా? నిర్ణయించాలని ఆయన అన్నారు

సమితులద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు అస్పష్టంగా ఉందని సమాలుచేయడం విషయంలో సమితులు బాధ్యతవహించడం లేదని ఆయన అన్నారు.

పి. ఎస్. ఆర్. అప్పారావుకు కొత్త పదవి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11

రాష్ట్రంలోని మూడు అకాడమీల కార్యకలాపాలను, ఇతర సాంస్కృతిక సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచడానికై ఒక ప్రత్యేక పరిశోధనాధికారిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించనున్నది.

ఈ ప్రత్యేక అధికారి రాష్ట్రసాంస్కృతిక మంత్రిత్వశాఖలో పనిచేస్తారు. సాంస్కృతిక వ్యవహారాల శాఖలోని ప్రచురణ నిర్వహణ విభాగం అధికారిగా కూడ పనిచేస్తారు.

ఈ పదవికి డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావును నియమిస్తారని అధికారి కంగా నేడిక్కడ తెలియవచ్చినది.

సాంస్కృతిక వ్యవహారాలపై వివిధ అంశాలను గూర్చి ప్రముఖులు రచించిన పత్రాలను ప్రచురించాలని సాంస్కృతిక మంత్రిత్వశాఖ తలపెట్టినది

ఈ నెల 15 వ తేదీన గ్వాలియర్‌లో శరీర సౌష్టవ పోటీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 11

జాతీయ బహుమతుల బహూకరణకు గాను అఖిలభారత శరీర సౌష్టవ పంచమ పోటీ ఈ నెల 15 16 తేదీలలో గ్వాలియర్ లోని లక్ష్మీబాయ్ శరీర వ్యాయామ విద్యాకళాశాలలో జరుగుతుంది. ఈ పోటీలో 64 మంది పోటీదార్లు పాల్గొంటారని అనుకుంటున్నారు వీరిలో 11 మంది స్త్రీలున్నారు. 1965-66 లో జరిగిన జాతీయ శరీర సౌష్టవ పరీక్షల నాధారంచేసుకొని, దేశం నలుమూలలనుంచి ఈ పోటీదార్లను ఎన్నిక చేశారు.

శరీర సౌష్టవం పెంపొందించుతూనే నిత్యై ప్రజలను పోత్సహించటానికిగాను, 1959-60 లో కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ జాతీయ శరీర సౌష్టవ ఉద్యమాన్ని ఆరంభించింది.

తపాలాఉద్యోగుల మహాసభనుండి 200 మంది ప్రతినిధుల వాకౌట్

విజయవాడ ఫిబ్రవరి 11 పిటిఐ

ఇక్కడ జరుగుతున్న అఖిలభారత తపాలాశాఖ ఉద్యోగుల సంఘం 9వ వార్షిక మహాసభకు హాజరవుతున్న ప్రతినిధులలో సుమారు రెండువందల మంది ప్రతినిధుల అధికార పత్రాల సమస్యపై మహాసభ అవలంబించిన వైఖరికి నిరసనగా ఉదయం సభనుండి వాకౌట్ చేశారు

మహాసభ ప్రారంభమైన రోజునుండి మైసూరు ప్రతినిధులు తమ అధికార పత్రాలను నిరాకరించినట్టు సభకు విన్నవించారు. ఈ సమస్యను పరిశీలించడానికి మహాసభ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఉపసంఘం తన నివేదికను నిన్న సమర్పించింది. మహాసభ రాత్రి ఈ అంశాన్ని చర్చకు తీసుకొన్నది. సభలో చర్చలు ఈ ఉదయంవరకు కొనసాగాయి.

అధికార పత్రాలు లేవన్న కారణగా వందమంది ప్రతినిధులను సభలో పాల్గొనటానికి వీలులేకుండా చేసినందుకు ఈ మహాసభ మోసపూరితమైనదిగా పేర్కొంటూ దీనిలో చర్చలు జరపడంపట్ల మైసూరు, మహారాష్ట్ర ప్రతినిధులు ఆక్షేపణ తెలిపారు. సభ్యులలో ఈ ఉదయం మహాసభనుండి పోయిన వారిలో మైసూరు, మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌ల ప్రతినిధులు ఇతర సర్కిళ్లనుండి వచ్చిన కొందరు ప్రతినిధులు కూడ వున్నారు. తర్వాత వారు ఊరేగింపు జరిపారు.

ముల్కరాజ్ ఆనంద్ ఉపన్యాసాలు

హైదరాబాదు. ఫిబ్రవరి 11

ప్రముఖ నవలా కారుడు, కేంద్ర లలిత కళా అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ముల్కరాజ్ ఆనంద్ శాస్త్రీ రీజినల్ రిసర్చ్ లాబొరేటరీ హాలులో ఈనెల 18, 19 తేదీలందు "కళా వైజ్ఞానిక రంగాలలో స్పృజనాత్మక అనుభూతికి మూలం ఒకటి" అనే విషయంపై ప్రసంగిస్తారు.

కాంగ్రెస్ తిరుగుబాటు దారులతో స్వతంత్ర పార్టీ సర్దుబాట్లు

భువనేశ్వర్‌లో మసానీ ప్రకటన

భువనేశ్వర్ ఫిబ్రవరి 11 పిటిఐ

వచ్చే జనరల్ ఎన్నికలలో స్వతంత్ర పార్టీ ఒరిస్సా గుజరాత్, రాజస్థాన్ – మూడు రాష్ట్రాలలో అధికారం చేపట్టడానికి ప్రయత్నించగలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. మసాని నేడిక్కడ ప్రకటించారు.

తమపార్టీ ఏ ఇతర ప్రతిపక్షంతోను ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోదని ఆయన అన్నారు. కాంగ్రెస్ తిరుగుబాటుదారులతోను, ఇండిపెండెంట్లతోను స్వతంత్రపార్టీ సర్దుబాట్లుచేసుకొనగలదని ప్రజాస్వామిక పార్టీలతోకూడా సర్దుబాట్లు చేసుకొనగలదని ఆయన అన్నారు

ఈ సందర్భంలో ఇప్పటివరకు ఒక ఎస్.ఎస్.పి తో మాత్రం తాను సంప్రతింపులు జరిపానని ఆయన తెలిపారు.

స్వతంత్రపార్టీ ఇతర పార్టీలతోలేని మిశ్రమ ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా అందుకు సుముఖత్వం తెలుపుతూ గత పదిహేనేళ్లుగా మిశ్రమ ప్రభుత్వాలు కొనసాగుతున్న పశ్చిమ బెంగాల్‌నీ ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

మహిళా సంక్షేమ కేంద్రాల ఏర్పాటుకు లలితాశాస్త్రి కృషి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 11 (యు. ఎన్. ఐ)

కస్తూర్బా మహిళా సంక్షేమకేంద్రాల పద్ధతి దేశమంతటా మహిళా సంక్షేమ కేంద్రాలను నెలకొల్పాలని శ్రీమతి లలితా శాస్త్రి సంకల్పించారు.

పెద్దమందిరి కాంగ్రెస్ అగ్రనాయకులలోను కేంద్ర ఉక్కు పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ టి. యన్. సింగ్ తోనూ శ్రీమతి లలితాశాస్త్రి ఈ ప్రతిపాదన గురించి చర్చించారు

రాజకీయాలనుండి విరమించుకున్న తరువాత సంఘసేవా కార్యక్రమం చేపట్టాలన్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆకాంక్షను ఈవిధంగా నెరవేర్చాలని శ్రీమతి శాస్త్రి నిర్ణయించుకున్నారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఈ విషయం శ్రీమతి లలితాశాస్త్రితోనూ శ్రీ టి. యన్. సింగ్‌తోనూ చర్చించి ఈ కార్యక్రమంలో తనతో కలిసిపని చేయాలని వారినికోరారు.

ఈ సంక్షేమ కేంద్రంలో ఒక పాఠశాల అంబర్ చరఖా తదితర కుటీర పరిశ్రమల శిక్షణ కేంద్రం ఒక గ్రంథాలయం ఉంటాయి. ఈ కేంద్రానికి ఒకలక్ష రూపాయలు వ్యయమవుతాయని అంచనా. అలహాబాద్ జిల్లాలోని మాండా వద్ద తొలి కేంద్రాన్ని నెలకొల్పుతారు.

లాల్ బహదూర్ శాస్త్రి స్మారకట్రస్టు ఏర్పడిన తరువాత ఈ కేంద్రాల నిర్మాణం ప్రారంభమవుతుంది. ఈ కేంద్రాలకు ట్రస్టుద్వారా ఆర్థిక సహాయం లభిస్తుంది.

పత్రికల అభివృద్ధికి ప్రణాళిక అవసరం

ప్రెస్ క్లబ్‌లో శ్రీ ఎం. చలపతిరావు సూచన

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు. ఫిబ్రవరి 11

ఇతర అభివృద్ధి ప్రణాళికలు వలెనే పత్రికల అభివృద్ధికి కూడా ప్రణాళిక రూపొందించాలని ప్రముఖ సంపాదకుడు శ్రీ యం చలపతిరావు నేడు సూచించారు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ సభ్యులతో మాట్లాడుతున్న శ్రీ చలపతిరావు ప్రతి లక్ష జనాభా కల పట్టణాలలో ఒక పత్రిక ఉండవచ్చునని అటూ ఈ విధంగా పత్రికల అభివృద్ధికి అవసరమయ్యే న్యూస్ ప్రింట్ యంత్రపరికరాలు సమకూర్చుకోడానికి ఒక పంచవర్ష ప్రణాళిక అవసరమని అన్నారు.

ఈ సూచనలనే తాముచిన్న పత్రికల దర్యాప్తు సంఘానికి చెప్పామని వారు తమ నివేదికలో దాన్ని పొందుపరచారని అన్నారు.

జర్నలిజం వృత్తిలో అవాంఛనీయ ధోరణులను అరికట్టడానికి యూనియన్లు కృషిచేయాలని అటూ అన్ని రకాల ఒత్తిడులను సర్వసేళలా ప్రతిఘటించాలని సూచించారు. అక్రమ మార్గాలతోనే వారిని మామూలు సంభాషణలలో వ్యాసాలలో విమర్శనాలలో తీవ్రంగా ఖండించాలని అన్నారు.

ఇందుకోసం ఒక ప్రెస్ కౌన్సిల్ కావాలని జర్నలిస్టుల ఫెడరేషన్ ఆందోళన సాగించినదని ఇప్పుడు ప్రెస్ కౌన్సిల్ వస్తున్నదనీ అయితే వైద్యం, న్యాయవాది వృత్తి వలె జర్నలిజం రజిస్టర్డ్ వృత్తి కాబాలనీ అందుకోసం ప్రెస్ కౌన్సిల్ జర్నలిజం ప్రమాణాలను కాపాడటంలో ఎంతవరకు తోడ్పడుతుందనే విషయం కొత్త గా ఏర్పడిన కౌన్సిల్ సృష్టించే కేసు పత్రాలపై ఆధారపడి ఉంటుందనీ అన్నారు అది మంచికేకావచ్చు. లేకపోతే అల్లిమేకావచ్చు అని ఆయన అన్నారు.

మంత్రుల స్థాయి సమావేశంపై దౌత్య అధికారుల చర్చలు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 11 (యు.ఎన్ ఐ)

పాకిస్తాన్ హైకమిషనర్ అర్షద్ హుసేన్ నేడిక్కడనివిదేశాంగశాఖ కార్యదర్శిని కలుసుకున్నారు పాకిస్తాన్‌లో భారతహైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్ ప్రస్తుతం ఇక్కడేఉన్నారు ఆయన కూడా శ్రీ రూసుకలను కున్నారు.

ఫిబ్రవరి 14 వరకు పశ్చిమ బెంగాల్ తూర్పుపాకిస్తాన్ సరిహద్దును తెరచి ఉంచడానికి అంగీకరించారు

శ్రీ కేవల్ సింగ్ మంత్రుల స్థాయి సమావేశంపై సమాలోచనలకోసం వచ్చారు.

సభ్యులతో మొరార్జీ ఇష్టాగోష్ఠి

సికింద్రాబాద్ (కైపూర్). ఫిబ్రవరి 11 (యు.ఎన్ ఐ)

ఆహార సమస్యకు సంబంధించిన తీర్మానంపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని ఇందిరాగాంధీ, శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడికివచ్చి, పార్టీలో అసమ్మతివాదులతో కలసిపోయారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రతినిధులతో మాట్లాడుతున్నప్పుడు ఫొటోగ్రాఫర్లు ఫొటోలు తీస్తుండగా ప్రతినిధులు హర్ష

తెలుగు చిత్రాలకు ప్రత్యేక సెన్సార్ బోర్డును ఏర్పాటు చెయ్యాలని కేంద్రానికి సూచన

గుంటూరు ఫిబ్రవరి 11

తెలుగు చలన చిత్రాలన్నింటికి హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేక సెన్సారుబోర్డును ఏర్పాటు చెయవలెనని రాష్ట్రప్రభుత్వం చలనచిత్రఆర్థికసహాయ సంస్థను నియమించవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇక్కడ జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ అయిదవ మహాసభ తీర్మానించింది.

ఈ సభలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవంచేశారు భారతీయ వాణిజ్యమండలి కార్యాలయంలో జరిగిన ఈ సభకు శాసనసభ్యుడు శ్రీ జి రామస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు సభికులకు స్వాగతంచెప్పారు అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ముఖ్యమంత్రికి వక్తలకు సుస్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ సినిమాలు, నాటకాలు చూడడం ఇష్టంలేదని చెప్పే వారి పట్ల తనకు విశ్వాసంలేదనిఅన్నారు ప్రజలలో ఉత్తమాభిరుచులను పెంపొందించ డానికి ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సహించడానికి ప్రతిజిల్లా కేంద్రంలోను ఒక ఆడిటోరియమును నెలకొల్పవలెనని ఆయన సూచించారు

జిల్లా కలెక్టర్ శ్రీ వి శ్రీనివాసాచారి, ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ మద్దిముదర్శనం, మేజర్ ఏ. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించిన అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి కృష్ణమోహన్ వందన సమర్పణ చేశారు

రెండవరోజున శ్రీనివాసమహాల్ లో బ్యాంక్వెట్ విశేషాలైన సినిమా కళాకారులకు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కొలనుబాక గోపాలరెడ్డి అధ్యక్షతన బహుమతి ప్రదానం జరిగింది తొలుత హోలు మేనేజర్ శ్రీ సుందరరావు అహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ అడుగి సుబ్బారావు, "సుమంగళి" సహాయ నిర్మాత శ్రీ టి వి ఎస్. శాస్త్రి సంగీత దర్శకుడు శ్రీ కె. వి. మహాదేవన ఉత్తమ కొత్తనటుడు శ్రీ రామ్మోహన్ ఉత్తమ కొత్తనటి సుకన్య, జాతీయ రోజారాణిలకుఅసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు పరిచయం చేశారు. సభ ఉదయప్రదేశ్ కావాలని కోరుతూ ప్రధాని ఇందిరాగాంధీ మేమోరీ గవర్నర్ శ్రీ గిరి శ్రీ బి ఎన్. రెడ్డి, శ్రీ చిత్తూరు నాగయ్య ప్రభృతులు సందేశాలు పంపారు.

శ్రీ ఎన్ టి రామారావు తరపున ఆయన తలిదండ్రులు కుమారుడు హాజరైనారు

ఈ సందర్భంలో డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ బ్యాలట్ జరిపి ఉత్తమ నటీనటులను, సాంకేతిక నిపుణులను సన్మానిస్తున్నందుకు అసోసియేషన్‌ను అభినందించారు కాలట్ విశేషాలకు జాపనీస్ రచయిత శ్రీ పె మట్సురా బహుమతి ప్రదానంచేశారు అహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ ఆర్ వి ఎన్. సుబ్బారావు స్వాగత ప్రసంగం సమర్పించారు సన్మానితులు ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు. గుంటూరు అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ డి వి. నాథ్ వందన సమర్పణ చేశారు

సాయంత్రం వాణిజ్యమండలి కార్యాలయంలో "సమాజంలో ఫిలింఫాన్స్ అసోసియేషన్ పాత్ర"అన్న విషయంపై గోష్ఠి జరిగింది. సభకు శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్ వి. రాజగోపాల్ ప్రారంభోపన్యసిస్తూ సమాజానికి అవసరమైనవి ప్రబోధాత్మకమైన, విజ్ఞానాత్మక చిత్రాలని వాటినే ప్రేక్షకులు ప్రోత్సహించాలని చెప్పారు డాక్టర్ ముళ్ళపూడి అమరేశ్వరరావు, శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. రామచంద్రరావు శ్రీమతి నారాయణరావు ప్రభృతులు ప్రసంగించారు

నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌కు వచ్చే రెండేళ్ళకు డాక్టర్ కొలనుబాక గోపాలరెడ్డి గౌరవాధ్యక్షులుగాను డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షులుగాను శ్రీయుతులు పాలాది రామయ్య (ఎమ్.ఎల్ సి) జి కృష్ణమోహన్, మాతా జానకీనారాయణరావులు ఉపాధ్యక్షులుగాను, శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రధాన కార్యదర్శిగాను శ్రీయుతులు పి రామచంద్రరావు గుండు కృష్ణమూర్తి ఎమ్. మారుతీరావు విజయకుమార్ రరోగ, వి. మదుసూదనరావులను కార్యదర్శులుగాను మరి 18 మంది కార్యవర్గ సభ్యులు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిలో ఇద్దరు మహిళలు.

తీర్మానాలు

తెలుగు చలనచిత్రాలన్నింటికి హైదరాబాద్ కేంద్రంగా ప్రత్యేకమైన సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతి జిల్లా కేంద్రంలో సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేయడానికి నిర్ణయించినందుకు రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో చలనచిత్ర ఆర్థిక సహాయసంస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు ఆమోదించబడినవి.

నెం. 1, టి. టి. డబ్ల్యు. ఎ. ఎస్. స్టేషన్, బేగంపేట

పుస్తకాలను, ప్రచురణలను బైండు చేయడానికి 1-4-66 నుంచి 31-3-67 వరకు ఒక సంవత్సరానికి నీలువేసిన పెండ్లరను 28-2-1966 తేదీన మధ్యాహ్నం 1-30 గంటలవరకు రాష్ట్రపతి భవనపు కార్యాధ్యక్షులు తిమ్మకుంటూరు అంగరాజు ఖర్చు రు. 6000/-కార్యాలయం పనిచేసే రోజులలో ఉదయం 7-30 నుంచి 12-30 గంటల మధ్య పెండరు ఫారాలను పొందవచ్చును ధరావతు మొత్తంగా రు 100/-లను స్టేషన్ సీనియర్ ఎక్కౌంటు ఆఫీసరుకు చెల్లించి సదరు రశీదును, అడ్రాయవన్ను చెల్లించు వర్టిఫికేటును పెండరుకు జతచేసినపుడు పెండర్లు 28-2-1966న ఉదయం 8 గంటలకు ఆఫీసులో హాజరుగా వుంటే పెండరర్ల సమక్షంలో తెరువబడును.

DA-1(303)/65

ఆఖరుసారి వేలం

సికింద్రాబాద్ స్టేషన్‌కు ఎదురుగా నున్న వెల్కం హోటల్ వెనుక రెజిమెంటల్ బజారులో గల 9-4-168 నుంచి 170- 9-8-518 వరకు నెంబరు గల 5 యిళ్లు ఆదివారం 13-2-66 ఉదయం 10 గంటలకు ఆఖరు సారిగా విడిచిడిగా వేలం చేయబడును.

ఆంధ్ర జనత అక్షనీర్సు
బడిచౌడిరోడ్, సుల్తాన్ బజార్
ఫోన్: 45872

రాయ్‌అండ్‌సన్స్(ప్ర.లి.)

జ్యూస్ వైన్ ఫ్యాక్టరీ,

కూకట్ పల్లి హైదరాబాదు-37

అన్‌స్కిల్డ్ కార్మికులు స్త్రీ, పురుషులు మా ఫ్యాక్టరికి కావలెను. ఉద్యోగములో చేరదలచిన వారు మా ఫ్యాక్టరికి ఉదయం 9 గంటలనుండి 11 గంటల మధ్య ఫ్యాక్టరి పనిచేయు రోజులలో వారి వారి దరఖాస్తులతో స్వయముగా రావాలి.

ఫుడ్ టెక్నాలజిస్ట్

ఇప్పుడు లభిస్తోంది

సుప్రసిద్ధ

భాగ్‌సన్

యూనివర్సల్ మిల్కింగ్ మెషిన్ నెం 2 8 4

వెర్టికల్ మిల్కింగ్ మెషిన్ నెం- 4

సోల్ ఏజెంట్లు

GANESH EXPELLER WORKS (INDIA)
6/8, Military Square Lane, Off Madras Street, Bombay-1

విషయ నిర్ణయసభ చర్చ

(1వ పేజీ తరువాయి)

చేయడం ఒక దృష్టాంతమని ఆయన అన్నారు ఇండియాకు అమెరికా సహాయం ప్రధాని ఇందిరాగాంధీ అమెరికా పర్యటనపై ఆధారపడి ఉన్నదని అమెరికా ప్రభుత్వం ప్రకటిస్తున్న కారణంగా అమెరికా పర్యటన గురించి ప్రధాని తీవ్రంగా యోచించాలని శ్రీ మిశ్రా కోరారు

కేరళలో ఆహార పరిస్థితిని ప్రస్తావించి, లోపం కేరళ ప్రజలదే అన్న అర్థం స్ఫురింపజేయడానికి ఆహార శాఖమంత్రి యిట్టిమ్మిన్నారని శ్రీ మిశ్రా అన్నారు

కేరళలో ఆహారధాన్యాల ఉత్పత్తి గత 15 సంవత్సరాల కాలంలో రెట్టింపు పైగా పెరిగినదని, విదేశమారకం అర్జనలో 19 శాతం కేరళ రాష్ట్రం ఆర్జిస్తున్నదని అయినా ఈ రెండు అంశాలను అందరూ విస్మరిస్తున్నారని శ్రీ మిశ్రా అన్నారు

ఆహారసమస్యను జాతీయ స్థాయిలో పరిశీలించడానికి బదులు రాష్ట్రాల వారిగా విడగొట్టినందుకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోగలదని శ్రీ మిశ్రా అన్నారు. ఆహారసమస్యపట్ల ఎఐసిసి ఇప్పటికంటె ఎక్కువశ్రద్ధ చూపవలసిన తరుణం ఆసన్నమైనదని ఆయన చెప్పారు

ఎరువుల సరఫరా

ఎరువుల సరఫరాకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విధానం పొత్తిగా సమర్థనీయం కాదని శ్రీ కె. డి మాలవీయ విమర్శించారు

ఈ విధానం ఫలితంగా కొత్త సమస్యలు ఉత్పన్నం కాగలవని ఆయన అన్నారు

పోవలిస్టు ధ్యేయాలకు అంకితమైన భారతదేశం, విదేశ సహాయంతో దేశంలో ఎరువుల ఉత్పత్తిని హెచ్చించే నిమిత్తం ఎరువులధరల నిర్ణయంలో ఫ్యాక్టరీలకు సంపూర్ణస్వేచ్ఛ కల్పించడం ఎంతమాత్రం సమంజసంగా లేదని శ్రీ మాలవీయ అన్నారు ఇది చాలా తీవ్రమైన విషయం ప్రభుత్వం పునఃపరిశీలన జరపడం మాత్రమే కాక, కాంగ్రెస్ అధ్యక్షుడు పైకం ఈ విషయాన్ని పరిశీలించాలని శ్రీ మాలవీయ కోరారు.

సోవలిస్టువిధానాల దృష్ట్యా ఈ విషయం పై పునఃపరిశీలన జరపాలని ప్రధానికి శ్రీ మాలవీయ విజ్ఞప్తిచేసారు.

విదేశదిగుమతులు విదేశసహాయంపై వివరితంగా ఆధార పడడం ద్వారా దేశంలో స్వయం కృషి సాహిత్య మన సత్యాన్ని పరిత్యజించ సృష్టిస్తున్నదని శ్రీ ఎస్.ఎస్.మిశ్రా చెప్పినవిషయంతో శ్రీ మాలవీయ ఏకీభవించారు

ఆహారరంగంలో అధికోత్పత్తి సాధించడానికి తగినంత యత్నం జరగడంలేదని గ్రామీణప్రాంతాలలో రుణ సౌకర్యాల కల్పన గురించి ప్రకటనలు ప్రసంగాలు భారీఎత్తున సాగినప్పటికీ, ఈసందర్భంలో చెప్పుకోదగినంతకృషి ఇంతవరకు జరగ లేదని అన్నారు.

భారీఎత్తునరుణసౌకర్యాలుకల్పించడం అవసరమనీ ఒక్క రిజర్వుబ్యాంకు మాత్రమే ఈ పనిచేయజాలదని చెబుతూ ఈ లక్ష్యసాధనకు బ్యాంకులను ప్రభుత్వ అజమాయిషీ క్రిందకు కొనిరావడం అవసరమని చెప్పారు.

ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గుదల గురించి కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఇటీవలి కాలంలో పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేసారనీ విదేశాల నుండి దిగుమతి చేయబోవలసిన ఆహార ధాన్యాలలోటు 15 సంవత్సరాల క్రితం ఐదు లక్షల టన్నులుకాగా, ఈ సారు ఈలోటు కోటిటన్నులకు పెరగడమే సక్రమకృషి జరగలేదనడానికి నిదర్శనమని శ్రీ మాలవీయ చెప్పారు.

కేరళలో పరిస్థితి

కేరళలో రేషన్ బియ్యం కొటాను తొలి స్థాయికి హెచ్చించడమనే సహాయము ఎదుర్కొనాలని శ్రీ సి. ఎం స్టీఫెన్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రేషను కోటాలో కోతను భర్తీ చేసినపుడు, ఆ రాష్ట్రానికి అదనంగా 96 వేల టన్నుల బియ్యం అవసరమని అన్నారు

జాతీయ సమైక్యత పరిరక్షణ ఆవశ్యకత దృష్ట్యా ఈ సహాయమును ఎదుర్కొనక తప్పదని శ్రీ స్టీఫెన్ అన్నారు.

ఆహార మండలాలపద్ధతి రాజ్యాంగంలోని 301వ ఆర్టికల్‌కు విరుద్ధంగాఉన్నదని అన్నారు

కేరళకు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసే బియ్యం కోటా 11 లక్షల టన్నుల నుండి 7 లక్షల టన్నులకు తగ్గినదనని ఆయన చెప్పారు విదేశ మారకం అల్పవలో కేరళ ప్రముఖ స్థానం ఆక్రమిస్తున్నదని చెబుతూ, ఆహారోత్పత్తి హెచ్చించడానికి వాణిజ్యపంటలను తగ్గించాలనడం సమంజసంకాదని అన్నారు కేరళ, పశ్చిమ బెంగాల్ వస్తులు ఉండకుండా చూడవలసినబాధ్యత తక్కిన దేశంపై కలదనిచెబుతూ తమకు కష్ట కాలం ఎదురైనపుడు ఇతరులు తగినంత సహాయం అందచేస్తున్నారాలని శ్రీ స్టీఫెన్ ప్రశ్నించారు. కేరళలోఇదివరకెన్నడూ కాటకపరిస్థితి సంభవించలేదని చెప్పారు

కేరళలో ప్రస్తుత పరిస్థితిపట్ల తక్కిన దేశం పానుభూతి ప్రదర్శించాలనిఆయన కోరారు

ఆహారమండలాల పద్ధతి మూలంగా విద్యేషాలు సర్వదుకాయనీ మిగులు రాష్ట్రాల నుండి తరుగు రాష్ట్రాలకు ఆహారధాన్యాలరవాణాకు ఆటంకం ఉండరాదని ఆయన చెప్పారు

కేరళలో రోజుకు 140 గ్రాముల బియ్యం తలసరికోటాకాగా, మద్రాసులోను, కోయంబత్తూరులోను 240 గ్రాములు ఇస్తున్నారనీ. ఈ వివక్షత సహించలేనిదని ఆయన ఎలుగెత్తి చాటారు.

జవాబు పెరుగుదలను అదుపులో పెట్టవలసిన ఆవశ్యకతను తీర్మానంలో ప్రస్తావించలేదని శ్రీ శైలకుమార్ ముఖర్జీ విచారం వెలిబుచ్చారు.

బియ్యం తినడానికి అలవాటు పడిన ప్రజలు తమ ఆహార వర్తనలను మార్చుకొనడానికి సిద్ధ పడాలని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఆహార మండలాల పద్ధతిని అధికోత్పత్తి ప్రచార కార్యక్రమాన్ని రద్దు పరచాలని మాజీ మంత్రి శ్రీ మహావీర త్యాగి కోరారు.

కాంగ్రెస్ విభాగాలలో పోషణం ప్రధాన మాత్రమైనప్పుడు, ఆహార రంగంలో అధికోత్పత్తి సాధనకు కృషి జరగక పోవడానికి కారణం లేదని అన్నారు.

ఆహార మండలాల పద్ధతి అమలులో ఉన్నప్పటికీ కూడా అక్రమంగా ధాన్యం రవాణాచేసి లాభాలు ఆర్జిస్తున్నారనీ, మండలాల పద్ధతి వల్ల ప్రాంతీయ తత్వం పెంపొందగలదని శ్రీ త్యాగి చెప్పారు.

ఇరిగేషన్ సదుపాయాలు సమృద్ధిగా ఉన్న పక్షంలో, ఐదేళ్ళ లోగా ఆహారోత్పత్తిని మూడింతలు హెచ్చించ వచ్చునని ఆయన అన్నారు.

ఆహార రంగంలో ఎంత అధికోత్పత్తి సాధించినప్పటికీ. జవాబు పెరుగుదలను ఆదుపులో పెట్టనిదే యెడల ప్రయోజనం ఉండదని శ్రీ కె. కరుణాకరన్ (కేరళ) అన్నారు.

ముఖ్యమంత్రి వైఖరిపై ఉద్యోగుల సంఘం నాయకుని విమర్శ

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, ఫిబ్రవరి 11

ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంపుదల విషయమై మితిలేని బొడాసీన్యం వహిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఎన్ని విధాల శాంతియుతమైన ప్రదర్శనలు చేసినా ఉద్యమాలు నిర్వహించి తమ భావాలు ప్రకటించుకున్నా ప్రభుత్వం తన వైఖరిని మానుకోలేదు. ఈ వైఖరి సముచితమైనదికాదు. ప్రభుత్వం తప్పుకార్యదర్శనం చేసి ఉద్యోగుల కోర్కెలను మన్నించితీరాలి- అని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ పి రామబ్రహ్మం నిన్న స్థానిక వర్తకసంఘ భవనంలో జరిగిన బహిరంగ సభలో పేర్కొన్నారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమష్టి కార్యాచరణ సంఘం పక్షాన జరిగిన ఈ బహిరంగ సభకు జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలలోని యన్ జి వోలు వివిధ సంఘాల నాయకత్వంలో "నిరసనదినం" బ్యాడ్జీలు ధరించి ప్రశాంత ప్రదర్శనద్వారా సభకు విచ్చేశారు

సమష్టి కార్యాచరణ సంఘ కన్వీనరు శ్రీ పి. భద్రయ్య స్వాగతం చెప్పారు.

శ్రీ రామబ్రహ్మం తమ ప్రసంగంలో యిలా యిలా పేర్కొన్నారు:

వివిన్న శాఖలలో పనిచేస్తున్న సుమారు లక్షన్నర మందికి పైగా రాష్ట్ర వ్యాప్త సంతకాలతో ముఖ్యమంత్రికి తమ విజ్ఞప్తి అందజేయడానికి వెడితే వారు కనీస సానుభూతిపైనా ప్రదర్శించలేకపోవడం శోచనీయమన్నారు ఎన్ జి వోల కోర్కెలు సవ్యమైనవి న్యాయమైనవి. అట్టిపాటిని త్రోసిరాజనడం ప్రజాస్వామ్యరాజ్యాంగానికి అలిలపడియం కాదన్నారు. అత్యధిక సంఖ్యాకులైన ప్రభుత్వోద్యోగుల సంక్షేమ సమస్యను తృణీకరించే ముఖ్యమంత్రి పైఖరిలో సత్వర మార్పు రావాలని న్యాయమైన నిర్ణయానికివూనుకొని లక్షలాది ఉద్యోగుల శ్రేయో జీవనానికి కారకులు కావాలనీ ముఖ్యమంత్రిని కోరుతున్నామని అన్నారు.

హైదరాబాద్ ఎన్ జి వోల సంఘం ఖమ్మంజిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఐ వి. కృష్ణ వీ. ఆర్. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎస్ వీ కె షఫీ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ భాజా మొహినుద్దీన్, మరియు వెంకటామయ్య ప్రభృతులు కరువు భత్యం పెంపుదల అవశ్యకతను నొక్కివక్కాణించారు.

స్థానిక న్యాయవాదులు, శ్రీ కె. సుందరరామారావు నరసింహారావు జ్యోతి, స్థానిక కళాశాల అధ్యాపకులు శ్రీ వి యస్. ప్రకాశరావు శ్రీ వి ఆర్. వైద్య ప్రసంగిస్తూ సమైక్యంగా క్రమశిక్షణతో జరుపబడుతున్న ఉద్యమ కృషి తప్పక ఫలించగలదని కోర్కెలపై న్యాయబద్ధమైన వైఖరినే ప్రభుత్వం అవలంబించ గలదని తామాశిస్తున్నామన్నారు. అనంతరం కరువు భత్యం పెంపుదల విషయమై సమష్టి కార్యాచరణ సంఘం పక్షాన ప్రవేశపెట్టిన ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఫిబ్రవరి ఆఖరువారంవరకు ప్రభుత్వం ఒక నిర్ణయం చేయకపోయినట్లైతే మార్చి మొదటి వారంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుపు ప్రత్యక్ష చర్యకు దిగవలసి వస్తుందని ఆమోదించారు

విరసనదిన వందరంగం నిన్న ఉద్యోగులు తమ సాధారణ ఉద్యోగ కార్యక్రమాలు మామూలుగా నిర్వహించిన మీదటనే సభాకార్యక్రమం జయప్రదంగా కొనసాగింపబడింది. శాంతియుతంగా జరిపిన "ప్రొటెస్ట్ డే" సభకు పట్టణంలోని వేయిమందికిపైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

కన్వీనర్ శ్రీ పి. భద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు.

వియత్నామ్‌లో యుద్ధం అత్యంత ఆందోళనకరం

కాంగ్రెస్ విషయ నిర్ణయ సంఘ సమావేశంలో ప్రధాని ఇందిర ప్రకటన

పెద్దాపూరనగర్, ఫిబ్రవరి 10 (పి టి ఐ)

వియత్నామ్‌లో యుద్ధంఇంకా కొనసాగడంపట్ల భారతదేశం ఆందోళన చెందుతోందనీ ఈ యుద్ధం అతరింపజేయడానికి వీలైనంత త్వరలో మార్గం కనిపెట్టాలనీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు

అక్కడ జరుగుతున్న యుద్ధంపట్ల మనం విచారపడుతున్నాం ఆందోళన చెందుతున్నాం అన్నారామె.

70వ కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిర వియత్నామ్‌పై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం అధ్యక్ష స్థానంలో ఉండడంవల్ల అక్కడ ఏమి చేయాలో చెప్పడం భారతదేశానికి కష్టమైన పని అని చెప్పారు.

శ్రీమతి ఇందిర హిందీలో ప్రసంగించారు వియత్నామ్‌విషయంలో భారతదేశం ఎల్లప్పుడూ ఆసక్తి చూపుతూనే ఉందని ఆమె చెప్పారు.

ఆసియాలోనైనా ఆఫ్రికాలోనైనా భారతదేశం ఎప్పుడూ స్వాతంత్ర్యం కావాలనే వారి పక్షమే వహించిందనీ, దురాక్రమణ, దమననీతిని వ్యతిరేకించిందనీ ఆమె చెప్పారు. ఇతర దేశాలకు చేయగలిగిన సహాయమంతా చేసిందనీ, ఇకముందు కూడా చేస్తుందనీ శ్రీమతి ఇందిర చెప్పారు.

భంజ్‌దేవ్‌పై మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆరోపణ

భోపాల్, ఫిబ్రవరి 10 (పి టి.ఐ)

బస్తర్ రాజ్యాధిపత్యం కోల్పోయిన శ్రీ ప్రవీణ్‌చంద్ర భంజ్‌దేవ్ తిరిగి గుర్తింపును పొందడానికి చేతనైన ప్రయత్నాలన్నీ చేస్తున్నారని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆరోపించింది.

ఆకాశవాణి

ఆదివారం 13-2-1966

హైదరాబాద్-ఎ

406.4 మి (740 కిలోహెర్జ్)

ఉ 6-30 వందేమాతరం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 దేశభక్తి గీతాలు: 7-30 అమరవాణి 7-45 ఎస్. వి పాటస్కర్ వయొలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంగీత రవళి 8-30 మరాఠీ శ్రోతలకు 9-00 వార్తా వరణ మూచన 9-01 బర్మీంగిలియే 9-30 కన్నడ శ్రోతలకు 10-00 సర్దార్ హిందీలో కదంబ కార్యక్రమం 11-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన 2-01 ప్రాదేశిక సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాల విహారం 2-00 వాటిక (విజయవాడ నుండి రిలే) 4-10 ప్రసార సమాప్తి.

సా: 6-30 ప్రాంతీయ ప్రకటనలు 6-35 విజయవాడ వేళ 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడప లు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 సమస్యా పూరణం (విజయవాడ నుండి రిలే) 7-45 విజ్ఞాన వీధి 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 ఈమాసపుపాట కె శాస్త్రి 8-20 నగరవాణి 8-30 హైదరాబాద్ వివరణ 8-45 పరిచయపత్రం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ప్రసంగం (ఉర్దూ) 9-40 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 9-45 భగవత్‌సింగ్ జీవిత చరిత్ర (హిందీ) 10-15 గోవిందరావుదంబాలే 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన, వేటి భావన ప్రసార సమాప్తి అనగణమన

హైదరాబాద్-బి

కడప

265.5 మి (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

232.6 మి (980 కిలోహెర్జ్)

సా: 6-30 నుండి రా: 9-30 వరకు

89.42 మి (3355 కిలోహెర్జ్)

(హైదరాబాదు మాత్రమే)

ఉ 6-30 హైదరాబాదు ఎఫ్ యం 7-45 ప్రసార సమాప్తి.

60.12 మి (4990 కిలోహెర్జ్)

9-00 హైదరాబాదు ఎ వేళ 8-30 వోలేటి వెంకటేశ్వర్లు 9-30 ప్రసార సమాప్తి.

42.02 మి (7140 కిలోహెర్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

12-30 హైదరాబాద్ ఎవేళ 2-10 ప్రసార సమాప్తి.

60.12 మి (4990 కిలోహెర్జ్)

సా: 6-30 హైదరాబాదు ఎ వేళ 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వేళ 8-30 చిత్రసీమ 8-45 హైదరాబాద్ ఎ వేళ 9-30 విజయలక్ష్మి రమణన్ ఎమ్. కె వేణుగోపాలరావు, వయొలిన్ ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం 10-30 హైదరాబాద్ ఎ వేళ 10-35 వాతావరణ మూచన, వేటి భావన, ప్రసార సమాప్తి. అనగణమన.

విజయవాడ

357.1 మి (840 కిలోహెర్జ్)

ఉ 6-30 వందేమాతరం, కులోదయం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రాంజలి 7-30 అమరవాణి (హైదరాబాద్ నుండి రిలే) 7-45 సుబ్బన్న సంగీత్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బొమ్మ కథలు 9-15 ప్రసార సమాప్తి

మ: 12-30 డి. పాండురంగరాజు వయొలిన్ 1-00 రంగవల్లి హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

సా: 3-00 ప్రథమ 4-10 ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రకటనలు 6-35 పాపారాయుని పొరుపాటు నాటిక 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాద్ నుండి రిలే 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు 7-30 పరస విశోధిని సమస్యాపూరణం 7-45 లలిత సంగీతం 8-00 డి. పాండురంగరాజు వయొలిన్ 8-30 చిత్ర తరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-25 విరామ సంగీతం 9-30 సంగీతం కచేరి (హైదరాబాద్ నుండి రిలే) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన, అనగణమన, ప్రసార సమాప్తి.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత

45సంవత్సరముల అనుభవముగల భారత దేశములోనేగాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ వోహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్రు గాని ఆడవాండ్రుగాని గుప్త రోగములగల వారు మొదటిదినమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి మొదటి దినమే వచ్చి పరిపూర్ణ ఔషధమును పొందండి. డాక్టరు గారు లక్షలాది రోగులకు జాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడువనుల వల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు కఠినమైన బలహీనము తగ్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికీ సుఖముగా గడుపుకోగలరు.

ముఖ్యవిషయము:- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేకపోవుట మీకు తిన్న అన్నము జీర్ణానికి పట్టక బలహీనత ఉన్నయెడల మూత్రము యొక్క పరిణామము, పైత్రి, దమ్ము, వివిధమైన మీకు సంతోషము లేకుండ జాగుగా చేయబడును. నరముల బలహీనత విశిష్టమైన లలో చేయబడును ఒకేరోజు జాగుగా చేయబడును. సంప్రదించు సమయము -

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు
సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్ :

కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

మొఘలంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్ (ఏ.పి.)


ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: